తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
ఎడిటర్: గడ్డం నాగరాజు గౌడ్
94949 23460

https://epaper.tharangalu.in
RNI. TELTEL / 2022 / 83463
జాతీయ దిన ప్రతిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
బుధవారం
21- జనవరి
2026
సంపుటి 100
సంచిక 70
వెల రూ. 500

Published From: Hyderabad, Circulated::Hyderabad,Nalgonda,khammam,Rangareddy, Sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,krishna



## ట్రంప్ బరితెగింపు

ట్రంప్ సోషల్ మీడియా 'ట్రూత్'లో ప్రత్యక్షం
గ్రీన్‌ల్యాండ్ స్వాధీనం చేసుకోకుండా వదలమని సంకేతాలు
అంతర్జాతీయ రాజకీయాల్లో సంచలనం
'నాటో' దేశాల మద్దతు కోరుతున్న డెన్మార్క్

వాషింగ్టన్,జనవరి 20, తరంగాలు: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి అంతర్జాయ రాజకీయాల్లో పెను సంచలనం రేపారు. తన సోషల్ మీడియా 'ట్రూత్'లో ఆయన షేర్ చేసిన ఒక మ్యాప్ ఇప్పుడు ప్రపంచ దేశాల్లో తీవ్రమైన చర్చకు దారితీసింది. ఆ మ్యాప్?లో కెనడా, వెనిజులా, గ్రీన్?లాండ్ దేశాలను అమెరికా భూభాగంలో అంతర్భాగమై ఉండటం, వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్, సెక్రటరీ ఆఫ్ స్టేట్ మార్కో రూబియోతో కలిసి ట్రంప్ గ్రీన్?లాండ్ తీరంలో అమెరికా జెండాను పాతినట్లు ఉండటం కలకలం రేపింది.అలాగే వాషింగ్టన్?లోని వైట్ హౌస్ ఓవల్ కార్యాలయంలో కూర్చున్న ట్రంప్ వెనుక ఈ కొత్త మ్యాప్ కనిపించింది. ట్రంప్ ఎదుట ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, ఇటలీ ప్రధాని జార్జియా మెలోని వంటి 'నాటో' నేతలు ఉండటం గమనార్హం. డెన్మార్క్ తన ఆధీనంలోఉన్న గ్రీన్?ల్యాండ్?ను రక్షించుకునేందుకు ఇతర నాటో దేశాల మద్దతు కోరుతున్నది. తన ఆధీనంలో ఉన్న గ్రీన్?లాండ్‌పై తనకు పూర్తి నియంత్రణ కావాలని ట్రంప్ డిమాండ్ చేస్తున్నారు. దీనిని వ్యతిరేకిస్తున్న యూరోపియన్ వి భారీ టారిఫ్?లు విధిస్తానని హెచ్చ రించడంతో అంతర్జాతీయ స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. ఏదేమైనా ట్రంప్ దూకుడు చర్యలు ప్రపంచ రాజకీయాలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయనేది వాస్తవం. అలాగే కెనడాను అమెరికా 51వ రాష్ట్రంగా చేస్తామని ట్రంప్ గతంలో ప్రకటించిన సంగతి తెలిసిందే. అమెరికా నుంచి కెనడా భారీగా రాయితీలు పొందు తున్నదని, ఆ దేశం స్వతంత్రంగా మనుగడ సాగించలేదని, కెనడా అందుకే అమెరికాలో విలీనం కావాలని ట్రంప్ అభిప్రాయపడుతున్నారు. మరోవైపు తమ దేశం పట్ల ట్రంప్ అవలంబిస్తున్న వైఖరిని కెనడా ప్రధాని మార్క్ కార్నీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.



## ఫోన్ ట్యాపింగ్‌తో
# సంబంధం లేదు

సిట్ విచారణలో తెలంగాణ మాజీ మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్ జనవరి 20, తరంగాలు: ఫోన్?ట్యాపింగ్? కేసులో తెలంగాణ మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్?రావును సిట్? అధికారులు మంగళవారం దాదాపు ఏడు గంటల పాటు విచారించారు. జూబ్లీహిల్స్ ఎసిపి కార్యాలయానికి వచ్చిన హరీశ్?ను స్పెషల్ బ్రాంచ్ జాయింట్ కమిషనర్ విజరు కుమార్ మహేశ్వరం డిసిపి నారాయణ్?రెడ్డి, గ్రేహౌండ్స్ ఆపరేషన్స్ కమాండెంట్ రవీందర్, జూబ్లీహిల్స్ ఎసిపి వెంకటగిరి విచారించారు. తనకు సంబంధంలేని ప్రశ్నలు ఎందుకు అడుగుతున్నారని సిట్? అధికారులను హరీశ్?రావు ఎదురు ప్రశ్నించినట్టు తెలిసింది. విచారణ అనంతరం మీడియాతో హరీశ్?రావు మాట్లాడుతూౌఎన్ని నోటీసులిచ్చినా భయపడేది లేదన్నారు. నిరాధార ఆరోపణలు, అడిగిందే మళ్లీ మళ్లీ పోలీసు అధికారులు అడిగారని చెప్పారు. రేవంత్?కు దమ్ముంటే రిపించాలని డిమాండ్? చేశారు. హరీశ్?రావును జైలుకు పంపాలన్న దురుద్దేశంతోనే సిట్? నోటీసులు పంపించిందని బిఆర్?ఎస్? నమోదైన ఫోన్? ట్యాపింగ్? అంశాన్ని సుప్రీం కోర్టు కొట్టేసిందని గుర్తు చేశారు. ఒకవైపు హరీశ్?రావును ప్రశ్నించే ప్రక్రియ జూబ్లీహిల్స్? ఎసిపి కార్యాలయంలో కొనసాగుతుండగా.. వెలుపల భారీ సంఖ్యలో బిఆర్?ఎస్? శ్రేణులు హరీశ్?రావుకు మద్దతుగా చేసిన నినాదాలతో ఆ ప్రాంతం దద్దరిల్లింది. కార్యాలయం వైపు దూసుకొస్తున్న కార్యకర్తలను పోలీసులు పలుమార్లు వెనక్కి నెట్టేయడం, పలువురిని అరెస్ట్? చేసి అక్కడి నుంచి తరలించడం వంటి చర్యలు పలుమార్లు చోటు చేసుకున్నాయి.

## 14,88,781 మందికి కుక్క కాట్లు!

రేబిస్ వ్యాక్సిన్? డోసులు ఇచ్చారు.

హైదరాబాద్, జనవరి 20 :
రాష్ట్రంలో ఐదేళ్లలో 14,88,781 మంది కుక్క కాటుకు గురయ్యారు. వారికి 36,07,989 రేబిస్? వ్యాక్సిన్? డోసులు ఇచ్చారు. యూత్ ఫర్ యాంటీ కరప్షన్? అధ్యక్షుడు రాజేంద్ర సమాచార హక్కు చట్టం కింద అడిగిన ప్రశ్నలకు రాష్ట్ర ఆరోగ్య శాఖ ఈ మేరకు సమాధానం ఇచ్చింది. రాష్ట్రంలో

వివరాలు2లో..







## మేం బెదిరేది లేదు

కేసీఆర్‌కు నోటీసులిచ్చినా భయపడం!
సింగరేణిపై కిషన్?రెడ్డి ఎందుకు మౌనంగా ఉన్నారు?
తెలంగాణ భవన్?లో బీఆర్?ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

2 లో

## బీఆర్ఎస్, కాంగ్రెస్‌దే బొగ్గుస్కాం!

నైనీ బొగ్గు బ్లాక్ వ్యవహారంలో సమగ్ర విచారణ జరిపించాలి
రెండు పార్టీలూ సింగరేణి కార్మికుల రక్తాన్ని పీల్చాయి
కిషన్?రెడ్డికి లేఖ రాసే అర్హత బీఆర్?ఎస్ నాయకులకు లేదు
బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాంచందర్ రావు



2 లో

## గూగుల్.. ఫిలిప్స్..
# యునిలీవర్?

- ఫ్యూచర్'లో యూఏఈ
- సీఎం రేవంత్ బృందానికి తొలి విజయం
- పకటించిన ఆ దేశ ఆర్థిక, పర్యాటక శాఖ మంత్రి అల్ మార్రీ
- రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని కంపెనీలకు ఆహ్వానం
- తెలంగాణతో కలిసి పనిచేసేందుకు మేం సిద్ధమన్న 'గూగుల్'
- భాగ్యనగరంలో జీసీసీ ఏర్పాటును పరిశీలిస్తామన్న 'యూనిలీవర్'
- ఏఐ రంగంలో పెట్టుబడులకు 'రాయల్ ఫిలిప్స్' ఆసక్తి

'హైదరాబాద్, జనవరి 20, తరంగాలు: : స్విట్జర్లాండ్?లోని దావోస్ వేదికగా జరుగుతోన్న ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సు లో తెలంగాణ సర్కార్ తొలి విజయం సాధించింది. భారత్ ఫ్యూచర్ సిటీని ప్రపం చస్థాయి నగరంగా అభివద్ధి చేసేందుకు తెలంగాణతో కలిసి పనిచేయడానికి సిద్ధం గా ఉందని యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) ఆర్థిక, పర్యాటక శాఖ మంత్రి హెచ్?ఈ అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మార్రీ తెలిపారు. ప్రపంచ ఆర్థిక వేదిక -2026 సద స్సులో భాగంగా దావోస్?లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డితో యూఏఈ మంత్రి మంగళవారం భేటీ అయ్యారు'తెలంగాణ రైజింగ్' ప్రతినిధి బృందంతో కలిసి రాష్ట్రంలో చేపట్టే భారీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, ముఖ్యంగా

వివరాలు2లో..





బెంగాల్, తెలంగాణ రాష్ట్రాల్లో
## బీజేపీ గెలుపు ఖాయం

నబీన్ నాకు బాస్.. నేను సాధారణ కార్యకర్తను
బీజేపీలో సాధారణ కార్యకర్త కూడా జాతీయ అధ్యక్షుడు కాగలడు: ప్రధాని మోదీ
పార్టీ జాతీయ అధ్యక్షుడిగా నబీన్ బాధ్యతల స్వీకరణ



న్యూఢిల్లీ, జనవరి 20: తెలంగాణ, బెంగాల్ రాష్ట్రాల్లో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయ కేతనం ఎగురవేస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా సామాన్య ప్రజలు బీజేపీ విధానాలను ఆదరిస్తున్నారని చెప్పారు. గతంలో అసాధ్యం అనుకున్న చోట్ల కూడా పార్టీ అద్భుత విజయాలు సాధించిందని, అదే అద్భుతం తెలంగాణ, బెంగాల్?లోనూ జరుగుతుందని జోస్యం చెప్పారుఢిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికైన నితిన్ నబీన్ బాధ్యతలు స్వీకరించారు. ఈ

వివరాలు2లో..

జాతీయ దిన పత్రిక RNI . TELTEL / 2022 / 83463
తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం... సామాన్యుడి అస్త్రం...
బుధవారం 21, జనవరి 2026

# మేం బెదిరేది లేదు

హైదరాబాద్, జనవరి: ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్?కు నోటీసులిచ్చినా భయపడేదిలేదని, ఇలాంటి నోటీసులు వెయ్యి ఇచ్చినా, మరో వంద సిట్స్ వేసినా ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటామని బీఆర్?ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. సుప్రీం కోర్టు స్వయంగా తెలంగాణలో టెలిఫోన్ ట్యాపింగ్ జరగలేదని చెప్పినా, ఇదే అంశంలో రాష్ట్ర ప్రభుత్వం నోటీసులిచ్చిందని పేర్కొన్నారునిజంగానే సిట్ వేయాల్సి వస్తే మంత్రుల అరాచకాలు, అవినీతి, అక్రమాలపై వేయాలని, మంత్రి పొంగులేటి కొడుకు వందల మందితో వెళ్లి భూకబ్జాకు పాల్పడితే దానిపై సిట్ ఎందుకు వేయలేదని, అమృత్ టెండర్ల స్కాంపై సృజన్?రెడ్డి అంశంలో సిట్ వేయాలన్నారు. సింగరేణి టెండర్ల కుంభకో ణం లో అసలు సూత్రధారి సీఎం బావమరిది సృజన్ రెడ్డేనని కేటీఆర్ ఆరోపించారు. ఓ మీడియా కథనంపై సిట్ వేసి అరెస్టు చేసినప్పుడు, మరో మీడియా సంస్థ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్కాం చేశాడంటే సిట్ ఎందుకు వేయడంలేదని ప్రశ్నించాంకేవలం జర్నలిస్టులను అరెస్టు చేస్తు న్న సీఎం రేవంత్ రెడ్డి, మీడియా సంస్థల యాజమాన్యాలపై చర్యలు తీసుకునే ధైర్యం ఉందా? అని నిలదీశారు. మంగళవారం తెలంగాణ భవన్?లో మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. సింగరేణిలో ఇంత జరుగుతున్నా కేంద్రమంత్రి కిషన్?రెడ్డి ఎందుకు మౌనంగా ఉన్నారని ఆయన ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ కేసు లొట్టపీసు కేసు అని, దీనిని హైకోర్టు, సుప్రీం కోర్టు కొట్టివేసినా సిట్?తో విచారణ చేయిస్తున్నారని, తమకు న్యాయ వ్యవస్థపై నమ్మకం ఉందన్నారరేవంత్ రెడ్డికి డబ్బుల కట్టలతో దొరికిన నేరచరిత్ర ఉన్నదని, అదే విధంగా అందరికీ అది అంటించాలని చూస్తున్నారని విమర్శించారు. అడ్డగోలు సిట్ విచా రణల పేరుతోనే ఎన్ని రకాల తమాషాలు చేసినా కాంగ్రెస్ పార్టీ హామీలు, పరిపాలన వైఫల్యంపై ప్రశ్నిస్తూనే ఉంటామని ఆయన స్పష్టం చేశారు. అధికారం అందలం ఎక్కిచ్చినా బుద్ధి మాత్రం రేవంత్ రెడ్డి బురదలోనే ఉన్నదన్నాదొంగలు దొంగలు కలిసి ఊర్లు పంచుకుంటున్నారు, ఒక మంత్రి 20 శాతం, ఒకాయన బ్యాగ్ మ్యాన్, రెండు బ్యాగులు పంపాడేమో, బ్యాగులు బ్యాగులు పంచుకుని పదవులు కాపాడాకునే దండుపాళ్యం బ్యాచ్ అది, వాళ్ల కమీషన్లు, దందాల నుంచి దృష్టి మరల్చేందుకే ఈ విచారణలని సీఎం, మంత్రులను ఉద్దేశించి మాట్లాడారు. ఫోన్ ట్యాపింగ్ అంశంలో ఒక్క అధికారి కూడా ఇప్పటిదాకా ఎందుకు బయటకు మాట్లాడలేదని ప్రశ్నించారుగతంలో హరీశ్?రావుపై నమోదైన అక్రమ ఫోన్ ట్యాపింగ్ అంశాన్ని సుప్రీంకోర్టు కొట్టివేసిందన్నారు. కానీ కేవలం హరీశ్?రావుపై కుట్రతో జైలుకు పంపించాలన్న దురుద్దేశంతోనే సుప్రీంకోర్టులో ప్రజల డబ్బులు పెట్టి మరీ ప్రభుత్వం వాదించిందన్నారకుంభకోణాన్ని బయటపెట్టినందుకే నోటీసులానిన్న సీఎం రేవంత్?రెడ్డి బావమరిది బొగ్గు కుంభకోణాన్ని బయటపెట్టినందుకే సాయంత్రం హరీశ్?రావుకు నోటీసులు ఇచ్చారన్నారు. హరీశ్?రావు బొగ్గు కుంభకోణంలో బయటపెట్టిన సమాచారం తప్పు అయితే సంబంధిత మంత్రి, సింగరేణి అధికారులు ఇప్పటిదాకా ఏ ఒక్కరూ ఎందుకు మాట్లాడలేదన్నారు. కాంగ్రెస్ కుంభకోణాలను బయటపెట్టిన ప్రతిసారి రాష్ట్ర ప్రభు త్వం అటెన్షన్ డైవర్షన్ పనులు చేస్తున్నదని తెలిపారు. రేవంత్ రెడ్డి బావమరిది సృజన్ రెడ్డి కేంద్రంగా సింగరేణి టెండర్లను రిగ్గింగ్ చేశారని ఆరోపించారుఇప్పటిదాకా తొమ్మిది సింగరేణి టెండర్లను సీఎం కుటుంబం నియంత్రించిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి బావమరిది సృజన్ రెడ్డి స్వయంగా అందరినీ బెదిరిస్తున్నాడని, సర్టిఫికెట్ కోసం ఎవరైనా బెదిరింపులకు లొంగ కుండా ఉంటే, సైట్ విజిట్ సర్టిఫికెట్ అర్హులైన కంపెనీలకు ఇవ్వడం లేదని కీలక వ్యాఖ్యలు చేశారు. భట్టి విక్రమార్క రద్దు చేశామని చెప్తున్న నైని కోల్ బ్లాక్స్ వెనుక కూడా ఇదే అక్రమ దంద నడుస్తున్నదన్నారు. ఇతర కంపెనీలను అందరినీ బెదిరిం చి ఎక్కువ అంచనా విలువకు టెండర్లు వేశారని, అందుకే సృజన్ రెడ్డి కంపెనీకి కూడా అధిక విలువకు టెండర్లు దక్కించుకున్నారని తెలిపారఈ మొత్తం సింగరేణి అంశంలో ప్రధాన ముద్దాయి సృజన్?రెడ్డి... ఈ సింగరేణి దొంగతనంలో బీజేపీకి వాటాలు లేకుంటే ఎందుకు స్పందించడం లేదు? అని ప్రశ్నించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్వయంగా బాధ్యత తీసుకోవాలని, కేంద్రం భాగస్వాములుగా ఉన్న సింగరేణికి తీవ్రమైన ఆర్థిక నష్టం జరుగుతున్నప్పుడు ఎందుకు కిషన్ రెడ్డి మౌనంగా ఉన్నారుకేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి కూడా ఇందులో వాటాలు ఉన్నాయి అని అనుకోవాలి అని అన్నారు. వెంటనే ఈ అంశంపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ వేయాలని డిమాం డ్ చేశారు. నైనీ గనులతో పాటు మిగిలిన 9 కాంట్రాక్టులను రద్దు చేస్తారా లేదా అని హరీశ్?రావు ప్రశ్నించారని, అందుకే అటెన్షన్ డైవర్షన్ కోసం నోటీసులు ఇవ్వడం జరిగిందని కేటీఆర్ పేర్కొన్నారున్యాయవ్యవస్థపై మాకు నమ్మకం ఉందిఅసెంబ్లీలోనే 8 మంది మంత్రులను ఎదుర్కొన్న హరీశ్?రావును నలుగురు పోలీస్ అధికారుల ముందు కూర్చోబెడితే ఏమవుతుంది? అని కేటీఆర్ అన్నారు. న్యాయవ్యవ స్థపై తమకు నమ్మకం ఉన్నదన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ చిహ్నం, తెలంగాణ బలం, తెలంగాణ గళం తమ పార్టీ అని, ముఖ్యమంత్రి అనుచరుడు రోహిన్ రెడ్డి తుపాకీతో బెదిరించినప్పుడు, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ తుపాకీ ఎక్కుపెట్టి ఎనిమిది కోట్ల రూపాయల నగదు డిమాండ్ చేసినప్పుడు సిట్ ఎందుకు వేయలేదు? అని ప్రశ్నించారు.రెండు సంవత్సరాల తర్వాత తమ ప్రభుత్వం వస్తుంది అనే విషయాన్ని రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి రాజకీయ క్రీడలో పోలీస్ అధికారులు కచ్చితంగా భవిష్యత్తులో బలి అవుతారని, పోలీస్ అధికారులు అధికారులను వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. ఎమర్జెన్సీ ఉంటే మీరంతా లోపల ఉండేవారు అంటూ ఎక్కువ మాట్లాడుతున్న అధికారులు కూడా గుర్తుంచుకోవాలన్నారు. పార్టీ జెండా గద్దెలను దమ్ముంటే ముట్టుకోండి మా జెండా గద్దెలను ముట్టుకుంటే మీ గద్దెలు పోతాయని హెచ్చరించారు.

# గూగుల్.. ఫిలిప్స్.. యునిలీవర్?

మొదటి పేజి తరువాయి

భారత్ ఫ్యూచర్ సిటీపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్?రెడ్డి 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్ ను వివరించారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యమని చెప్పారు. ఇది దేశంలోనే తొలి నెట్- జీరో గ్రీన్?ఫీల్డ్ స్మార్ట్ సిటీగా రూపుదిద్దుకోనుందని తెలిపారు. సుమారు 30 వేల ఎకరాల్లో విస్తరించే ఈ నగరంలో ఏఐ, విద్య, ఆరోగ్యం, పరిశ్రమలు, నివాస, వినోద రంగాలకు ప్రత్యేక జోన్లు ఏర్పాటు చేయనున్నట్లు సీఎం వివరించారుఈ ప్రాజెక్ట్?లో ఇప్పటికే మారుబేని, సెమ్ కార్ప్ వంటి అంతర్జాతీయ సంస్థలు భాగస్వాములుగా ఉన్నాయని, ఇటీవలే రిలయన్స్ గ్రూప్ వంతారాతో ఫ్యూచర్ సిటీలో కొత్త జూ ఏర్పాటు కో సం అవగాహన ఒప్పందం కుదిరిందని సీ ఎం వెల్లడించారు. తెలంగాణతో వ్యూహాత్మక భాగస్వామ్యం ఏర్పాటుకు తమ ప్రభుత్వం ఆసక్తిగా ఉందని అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మా ర్రీ తెలిపారుప్రాజెక్ట్ వేగవంతమయ్యేందుకు రెండు ప్రభుత్వాల అధికారులతో సంయుక్త టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. యూఏఈ ఫుడ్ క్లస్టర్?తో తెలంగాణ కలిసి పనిచేసి గ్రామీణ, వ్యవసాయ ఆధారిత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలన్న ఆకాంక్షను ఆయన వ్యక్తం చేశారసమర్థవంతంగా పౌర సేవలు : సీఎంఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)ను వినియోగించి తెలంగాణలో పౌర సేవలను మ రింత సమర్థవంతంగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రపంచ ఆర్థిక వేదిక ఆధ్వర్యంలో దావోస్?లో నిర్వహించిన 'ఇంటెలిజెంట్ ఇన్?ఫ్రాస్ట్రక్చర్ ఫర్ బిల్డింగ్ కంపెటిటివ్ నెస్' అంశంపై జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో సీఎం రే వంత్ రెడ్డి మాట్లాడుతూ. రైతు భరోసా వం టి సబ్సిడీల ట్రాకింగ్ నుంచి మొదలుకుని ఆస్తి పన్ను వసూళ్లు, మహిళలకు అందించే సంక్షేమ పథకాల అమలు, పట్టణ మున్సిపల్ సమస్యల పరిష్కారం వరకు అనేక రంగాల్లో ఏఐ ఆధారిత పరిష్కారాలను తెలంగాణ ప్ర భుత్వం అమలు చేస్తోందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఏఐని సరైన దిశలో వినియోగిస్తే పాలన మరింత సమర్థవంతంగా మారుతుందన్నారు. హైదరాబాద్ గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లకు కేంద్రంగా మా రిందని, అన్ని రంగాలకు చెందిన అగ్రశ్రేణి కంపెనీలు తెలంగాణలో కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయన్నా రుఈ సదస్సులో స్మార్ట్ ఫ్యాక్టరీలు, స్థిరమైన ఇం ధన వ్యవస్థలు, ఏఐ ఆధారిత సేవలు, స్మార్ట్ సిటీల నిర్మాణంపై ప్రపంచవ్యాప్తంగా అమలవుతున్న ఉత్తమ విధానాలపై చర్చించారు. సమావేశంలో ఈజిప్ట్ పెట్టుబడులు, విదేశీ వాణిజ్య మంత్రి హస్సన్ ఎల్కహతీబ్, ఎమరాల్డ్ ఏఐ సీఈఓ వరుణ్ శివరామ్, ప్రపంచ మేధోసంపత్తి సంస్థ డైరెక్టర్ జనరల్ డారెన్ టాంగ్, జర్మనీ డిజిటల్ మంత్రిత్వ శాఖ మం త్రి కార్ స్టెన్ వైల్డ్ బెర్గర్, నోకియా సీఈఓ జస్టిన్ హోటార్డ్, హిటాచి సీఈఓ తోషియాకి టోకునాగా పాల్గొన్నారహైదరాబాద్?లో జీసీసీ ఏర్పాటు: అవకాశాలపై యూనిలీవర్ పరిశీలన వ్యాప్తంగా వస్తు వినియోగరంగంలో అగ్రగామిగా ఉన్న యూనిలీవర్ సంస్థ, హైదరాబాద్?లో గ్లోబల్ కెపబిలిటీ సెంటర్ (జీసీసీ) ఏర్పాటు చేసే అవకాశాలపై ఆసక్తి వ్యక్తం చేసింది. ప్రపంచ ఆర్థిక వేదిక -2026 సదస్సులో భాగంగా మంగళవారం దావోస్?లో సీఎం రేవంత్?రెడ్డి నేతృత్వంలో 'తెలంగాణ రైజింగ్' ప్రతినిధి బృందం యూనిలీవర్ చీఫ్ సప్లై చైన్ అండ్ ఆపరేషన్స్ ఆఫీసర్ విల్లెమ్ ఉయిజెన్తో సమావేశమైంది. తెలంగాణలో జీసీసీ ఏర్పాటు అంశంపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లకు కేం ద్రంగా హైదరాబాద్ వేగంగా మారుతుందని వివరించారదీనిపై స్పందించిన విల్లెమ్ ఉయిజెన్ హైదరాబాద్?లో జీసీసీ ఏర్పాటు అవకాశాలను తమ సంస్థ సానుకూలంగా పరిశీలిస్తుందని తెలిపారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. హైదరాబాద్?లో ఇప్పటికే మెక్?డొ నాల్డ్స్, హైనెకెన్, కాస్టకో వంటి ప్రముఖ ఎఫ్?ఎంసీజీ (త్వరగా వినియోగ వస్తువుల) సంస్థల జీసీసీలు విజయవంతంగా పనిచేస్తున్నాయని చెప్పారతెలంగాణకు యూని లీవర్ విలువైన భాగస్వామి అని, వేగవంతమైన అనుమతులు, లైసెన్సింగ్ ప్రక్రియలతో తెలంగాణ వ్యాపారాలకు అనుకూల రాష్ట్రం గా నిలుస్తోంది అని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణలోని పారిశ్రామిక పార్కుల్లో వినియోగ వస్తువుల తయారీ రంగంలో పెట్టు బడుల అవకాశాలను పరిశీలించాలని యూనిలీవర్?ను మంత్రి పొంగులేటి ఆహ్వానించారు. రంగంలో భాగస్వామ్యానికి రాయల్ ఫిలిప్స్ ఆసక్తఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో తెలంగాణతో భాగస్వామ్యమయ్యేందుకు ప్రముఖ హెల్త్ టెక్ సంస్థ రాయల్ ఫిలిప్స్ ఆసక్తి వ్యక్తం చూపింది. హైదరాబాద్?లో నాలెడ్జ్ హబ్ ఏర్పాటు అవకాశాలపై కూడా చర్చించేందుకు ముందుకొచ్చింది. ప్రపంచ ఆర్థిక వేదిక- 2026 వార్షిక సమావేశాల్లో భాగంగా స్విట్జర్లాండ్?లోని దావోస్?లో సీఎం రేవంత్?రెడ్డి నేతత్వంలోని 'తెలంగాణ రైజింగ్' ప్రతినిధి బృందం ఫిలిప్స్ గ్లోబల్ నాయకత్వంతో భేటీ అయ్యారరాయల్ ఫిలిప్స్ వైస్ ప్రెసిడెంట్, గ్లోబల్ హెడ్ జాన్ విల్లెమ్- స్కీజ్ గ్రాండ్ మాట్లాడుతూ.. ఏఐ రంగంలో తెలంగాణ చేపడుతున్న కార్యక్రమాలు తమను ఆకట్టుకున్నాయని చెప్పారు. ముఖ్యంగా ఆరోగ్య రంగంలో తెలంగాణ అమలు చేస్తున్న ఏఐ ఆధారిత సేవలపై ప్రశంసలు కురిపించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన ' తెలంగాణ నెక్ట్-జెన్ లైఫ్ సైన్సెస్ పాలసీ 2026- 2030' గురించి ప్రతినిధి బృందం వివరించింఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఔషధ తయారీ, పరిశోధనాభివృద్ధి (ఆర్ అండ్ డీ) రంగాల్లో ప్రపంచ స్థాయి, స్థిరమైన పారిశ్రామిక క్లస్టర్?ను తెలంగాణలో నిర్మిస్తున్నామని చెప్పారు. 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్?లో భాగంగా ఔటర్ రింగ్ రోడ్ , రీజినల్ రింగ్ రోడ్ మధ్యనున్న ప్రాంతంలో పెరి-అర్బన్ రీజియన్ ఎకానమీ (ప్యూర్ ) తయారీ, లాజిస్టిక్స్ కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.ఇన్నోవేషన్ అథారిటీ చైర్మన్?తో భేటీ 'తెలంగాణ రైజింగ్'లో పెట్టుబడుల అన్వేషణలో భాగంగా ఇజ్రాయెల్ ఇన్నోవేషన్ అథారిటీ చైర్మన్ ఆలోన్?క్ష స్టోపెల్?తో సీఎం రేవంత్?రెడ్డితో పాటు మంత్రులు శ్రీధర్?బాబు , పొంగులేటి శ్రీనివాస్?రెడ్డి భేటీ అయ్యారు. వ్యవసాయం, వాతావరణ మార్పులకు సం బంధించిన ఇన్నోవేషన్ స్టార్టప్?లకు సహకారాలపై విస్తృతంగా చర్చించారు. ఆర్టిఫిషి యల్ ఇంటెలిజెన్స్, డీప్?టెక్ ఇన్నోవేషన్?తో పాటు హెల్త్?టెక్, అగ్రిటెక్, సైబర్ సెక్యూరిటీ, ఏరోస్పేస్ వంటి సాంకేతిక రంగాల్లో తెలంగాణ స్టార్టప్?లకు ఇజ్రాయెల్ మద్దతివ్వడంతో పా టు భాగస్వామ్యం పంచుకుంటుంఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహా పలు రంగాల్లో ఇజ్రా యిల్ స్టార్టప్?లతో కలిసి తెలంగాణ పైలట్ ప్రోగ్రామ్?లను ప్రారంభించింది. అంతకుందు వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వార్షిక సదస్సు 2026లో పాల్గొనేందుకు వెళ్లిన తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం స్విట్జర్లాండ్?లోని జ్యూరిక్ నగరానికి చేరుకముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి సారథ్యంలోని ప్రతినిధి బృందానికి జ్యూరిక్ విమానాశ్రయం లో ప్రవాస తెలంగాణవాసులు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్విట్జర్లాండ్?లోని భారత రాయబారి మృదుల్ కుమార్ , ఇతర అధికారులు ఆత్మీయ స్వాగతం పలికి, మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉన్నతాధికారులున్నారు.యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో.. భాగస్వామ్యానికి ముందుకొచ్చిన సౌదీ సంస్థఅరేబియాకు చెందిన ప్రముఖ పారిశ్రామిక సంస్థ 'ఎక్స్ పర్టైజ్' స్కిల్ యూనివర్సిటీతో భాగస్వామయ్యేందుకు ఆసక్తి చూపింది. సంస్థ ప్రెసిడెంట్ , సీఈఓ మొహమ్మద్ ఆసిఫ్, దావోస్?లో సీఎం రేవంత్ రెడ్డి నేతత్వంలోని 'తెలంగాణ రైజింగ్' ప్రతినిధి బృందంతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యా వ్యవస్థకు ఉద్యోగ అవకాశాలకు మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించాలనే లక్ష్యంతోనే యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని తెలిపారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా పాఠ్యాంశాలు, ప్రాక్టికల్ శిక్షణ అందించడమే స్కిల్ యూనివర్సిటీ ప్రధాన ఉద్దేశమని తెలిపారుఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. 2047 విజన్?కు అనుగుణంగా తెలంగాణను భవిష్యత్?కు సిద్ధమైన ప్రతిభా కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. ఎక్స్?పర్టైజ్ సంస్థ సీఈఓ మొహమ్మద్ ఆసిఫ్ మాట్లాడుతూ.. ప్రతి ఏటా సుమారు 5వేల మంది నైపుణ్య కలిగిన సిబ్బందిని నియమించుకునే అవసరం తమకు ఉందని, ఆ అవసరాలను తీర్చేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీతో భాగస్వామ్యం చేసుకోవాలని ప్రతిపాదించారు. అవసరమైన అన్ని విభాగాల్లో శిక్షణను యూనివర్సిటీ తో కలిసి ప్రారంభించాలనుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు.

### బెంగాల్, తెలంగాణ రాష్ట్రాల్లో
# బీజేపీ గెలుపు ఖాయం

మొదటి పేజి తరువాయి

సందర్భంగా ఆయనకు మోదీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రధాని మాట్లాడుతూ.. తాను ఒక సాధారణ కార్యకర్తనని, నితిన్ నబీన్?నే తనకు బాస్ అని వ్యాఖ్యానించారు. గడిచిన పన్నెండేళ్లలో పార్టీ ఎన్నో రాష్ట్రాల్లో ఘన విజయం సాధించిందని గుర్తుచేశారు.తమ పార్టీలో ఒక సాధారణ కార్యకర్త కూడా పార్టీ జాతీయ అధ్యక్షుడు కాగలరని తెలిపారు. పార్టీ కొత్త దళపతి నేతృత్వంలో ఎన్నో విజయాలు సాధిస్తామని ఆకాంక్షించారు. తమ పార్టీ అంతా ఒక కుటుంబంలా కలిసి పనిచేస్తుందని వివరించారు. తమ పార్టీలో పదవుల కంటే బాధ్యతలకే ప్రాధాన్యం ఉంటుందని వ్యాఖ్యానించారు. అధ్యక్షులు మారినా, పార్టీ ఆశయాలు మాత్రం మారవని స్పష్టం చేశారు. దేశాభివద్ధిలో రాబోయే పాతికేళ్లు అత్యంత కీలకమని అభిప్రాయపడ్డారు. వికసిత భారత్ లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని పిలుపు నిచ్చారు.యువ నాయకత్వం పార్టీని కొత్త ఎత్తులకు తీసుకెళు ందని ఆశాభావం వ్యక్తం చేశారు. 'కొత్తగా వస్తున్న సాంకేతికతను అందిపుచ్చుకోవాలి. ఏఐ గురించి తెలుసుకోవాలి' అంటూ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్?నాథ్ సింగ్, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ముఖ్యనేతలు పాల్గొన్నారు.

# 14,88,781 మందికి కుక్క కాట్లు!

మొదటి పేజి తరువాయి

2020 నుంచి 2025 మధ్య 14,88,781 మంది కుక్క కాటుకు గురైనట్లు తెలిపింది. మరోవైపు 2020 జూలై నుంచి 2025 జూలై వరకు 21,466మంది పాము కాటుకు గురయ్యారని, వారికి 53,942 పాము మందు డోసులు ఇచ్చామని ఆరోగ్య శాఖ వెల్లడించింది. ఈ సమాచారాన్ని మంగళవారం మీడియాకు ఇచ్చిన సందర్భంగా రాజేంద్ర మాట్లాడుతూ.. పల్లె నుంచి పట్నం వరకు కుక్కకాటు బాధితుల సంఖ్య రోజురోజుకూ పెరిగిపోతోందన్నారు. ఇవి అధికారికంగా నమోదైన లెక్కలని, ప్రైవేటులో వేయించుకునే వారిని కూడా కలిపితే ఈ సంఖ్య మరింత పెరుగుతుందని పేర్కొన్నారు.

# దేశానికే ఆదర్శం ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు

హుజూర్‌నగర్/గరిడేపల్లి, : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రపంచంలోనే ఆదర్శవంతమైన విద్యా సంస్థలుగా నిలుస్తాయని భారీ నీటిపారుదల శాఖ, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్?కుమార్?రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా గరిడే పల్లి మండలం గడ్డిపల్లి గ్రామంలో రూ. 200 కోట్లతో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణ పనులను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను ఈ ఏడాది చివరి వరకు పూర్తి చేయాలని ఆయన సంబంధిత అధికారులు ఆదేశించారు. పాఠశాల నిర్మాణం లో భాగంగా 20 కోట్లతో మం జూరు చేసిన బిటి డబుల్ రోడ్డు ను వచ్చే వేసవికాలం వరకు పూర్తి చేయాల్సిందిగా ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పాఠశాల నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని విద్య మౌలిక సదుపాయాల సంస్థ ఎండి గణపతి రెడ్డిని కోరారు.మహిళా సంఘాలకు రుణాలపేదలకు ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీతో వారి ముఖాలలో వెలుగులు నిండుకు న్నాయని మంత్రి ఉత్తమ్ తెలిపారు. మంగళవారం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల, మఠం పల్లి, గరిడేపల్లి, హుజూర్?నగర్ మండలాల్లో పర్యటించారు. హుజూర్?నగర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో ప్రభుత్వం మహిళలకు వడ్డీ లేని రుణాలలో హుజూర్ నగర్ మున్సిపాలిటీలో 365 స్వయం సహాయక సంఘాలకు 1,36,62, 586 రూపాయల చెక్కులను అందజేసి మా ట్లాడారు.

# బీఆర్ఎస్, కాంగ్రెస్‌దే బొగ్గుస్కాం!

హైదరాబాద్,: సింగరేణి నైనీ బ్లాక్ వ్యవహా రంలో పాపం సగం బీఆర్?ఎస్?ది, సగం కాంగ్రెస్?దేనని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాంచందర్?రావు ఆరోపించారు. కోల్ టెండర్లలో బీఆర్?ఎస్, కాంగ్రెస్ పార్టీలు చేసిన అవినీతిపై సమగ్ర దర్యా ప్తు జరిపి దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు. మంగళవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాంచందర్?రావు ఢిల్లీలో మీడియాతో మాట్లా డారు.హరీశ్?రావు బీఆర్?ఎస్ పార్టీని సుద్దపూసలా చూపించే ప్రయత్నం చేస్తున్నారని, కానీ ఈ రాష్ట్రాన్ని మొదట భ్రష్టు పట్టించింది.. ఆ పార్టీయేనని, ఆ పాపా న్ని కొనసాగిస్తున్నది కాంగ్రెస్ పార్టీ అని, ఈ రెండు పార్టీలు పాపాత్ములేనన్నారు. బీఆర్?ఎస్, -కాంగ్రెస్ రెండు పార్టీలూ సింగరేణి కా ర్మికుల రక్తాన్ని పీల్చాయని విమర్శించారు. నైని టెండర్లు ఎందుకు రద్దు చేశారునైని బ్లాక్ టెండర్లు ఎందుకు ఇచ్చారు? ఎందుకు రద్దు చేశారు? ఎవరికి ఎంత ముడుపులు ముట్టాయి? ఈ విషయాలన్నింటిపై తెలంగాణ ప్రజలకు ప్రభుత్వం, డిప్యూటీ సీఎం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి సిట్ ఉంది, విజిలెన్స్ ఉందని, కేంద్రంలో సీబీఐ, ఈడీ ఉన్నాయని, ఏ సంస్థ దర్యాప్తు చేసినా సరే, దర్యాప్తు బీఆర్?ఎస్ ప్రభుత్వ కాలం నుంచే ప్రారంభం కావాలనాసింగరేణి -నైని బ్లాక్ టెండర్ల రద్దు వ్యవహారం కమీషన్లు కాంట్రాక్టుల పేరుతో కాంగ్రెస్ దోపిడీ పాలనకు నిదర్శనమన్నారు. నైని బ్లాక్ కేసు ద్వారా కాంగ్రెస్ పాలనలో టెండర్లు అభివృద్ధి కోసం కాకుండా కేవలం కమీషన్ల కోసమే జరుగుతున్నాయన్న నిజం బయటపడిందన్నారు. బీఆర్?ఎస్ నేతలు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డికి లేఖ రాసే నైతిక హక్కు వారికి లేదన్నారుసీబీఐ రాకుండా బీఆర్?ఎస్ జీవో తీసుకొచ్చింగత బీఆర్?ఎస్ ప్రభుత్వంలో కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై విచారణ జరగకుండా, సీబీఐ తెలంగాణలోకి రాకుండా జీఓ తీసుకొచ్చిందని ఆయన చెప్పారు. సీబీఐ దర్యాప్తు కావాలంటే రాష్ట్ర ప్రభుత్వ అనుమతి లేదా కోర్టు ఆదేశం అవసరమని, కానీ, ఈడీ విషయంలో అలా కాదు... ఆ సంస్థ అనేక కేసుల్లో దర్యాప్తు చేసి, కేసులు కూడా నమోదు చేసిందని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం, కోల్ స్కామ్ - ఇవన్నీ సెలెక్టివ్ అంశాల్లో మాత్రమే కాకుండా పూర్తి స్థాయిలో దర్యాప్తు జరగాలన్నారు.

జాతీయ దిన పత్రిక
తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463



# కల్లుగీత కార్మిక సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



వర్ధన్నపేట ప్రతినిధి, జనవరి 20, తరంగాలు: కల్లు గీత కార్మిక సంఘం వర్ధన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో కల్లుగీతా కార్మిక సంఘం నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు.మంగళవారం వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామ శివారులోని గౌడ కులస్తుల ఆరాధ్య దైవం శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయంలో కల్లుగీతా కార్మిక సంఘం వర్ధన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేజీకేఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు నర్సయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మెరుగు వీరస్వామి గౌడ్, గౌరవ అధ్యక్షులు పులి సోమయ్య గౌడ్, జిల్లా గౌరవ సలహాదారులు సట్ల సూర్యయ్య గౌడ్, పర్వతగిరి మండల అధ్యక్షులు సతీష్ గౌడ్, రాయపర్తి మండల అధ్యక్షులు సంపత్ గౌడ్ హాజరై ముందుగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, వర్ధన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన



సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మెరుగు వీరస్వామి గౌడ్,జిల్లా గౌరవ సలహాదారులు, వర్ధన్నపేట మండల ప్రధాన కార్యదర్శి సట్ల సూర్యయ్య గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. కల్లుగీత? కార్మికులకు రూ.4 వేలు పింఛన్, ఎక్స్?గ్రేషియా రూ.10 లక్షలకు పెంచాలన్నారు. పెండింగ్?లో ఉన్న గీత కార్మికుల ఎక్స్?గ్రేషియా డబ్బులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా కల్లుగీత వృత్తి చేసే వారందరికీ కాటమయ్య రక్షణ కిట్లు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మండల అధ్యక్షులు జనగాం యాకయ్య గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి సట్ల సూర్య గౌడ్,గౌరవ అధ్యక్షులు సుదగాని లక్ష్మణ్ గౌడ్, ఉపాధ్యక్షులు మెరుగు రాజయ్య గౌడ్, మండల సహాయ కార్యదర్శిలు బుర్ర అశోక్ గౌడ్, మడత ప్రశాంత్ గౌడ్, కార్యవర్గ సభ్యులు మడ్డి సుధాకర్ గౌడ్, బూర సంపత్ గౌడ్, సట్ల వెంకటరావు నరసయ్య, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# బిజెపి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**పరకాల మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం**

**కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన పరకాల మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జ్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు**



పరకాల, జనవరి 20,తరంగాలు : పరకాల మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం లో పరకాల మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జ్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు పాల్గొని పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి బూత్?ను కేంద్రంగా చేసుకొని ఇంటింటి ప్రచారం నిర్వహించాలని, కేంద్ర ప్రభుత్వ పథకాలు, ప్రధాని నరేంద్ర మోడీ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. ప్రతి వార్డులో బలమైన కమిటీలు ఏర్పాటు చేసి, ఓటర్లతో నిరంతర సంప్రదింపులు కొనసాగించాలని అన్నారు.ప్రత్యర్థి పార్టీల తప్పుడు ప్రచారానికి కార్యకర్తలు వాస్తవాలతో సమాధానం చెప్పాలని, సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూపుల ద్వారా బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. ముఖ్యంగా యువత, మహిళలు, లబ్ధిదారులను కలుసుకొని పార్టీపై విశ్వాసం పెంచేలా పనిచేయాలని అన్నారు.ఎన్నికల రోజున ప్రతి కార్యకర్త ఓటరు పోలింగ్ బూత్ వరకు వెళ్లేలా సమన్వయం చేయాలని, పోలింగ్ ఏజెంట్లు సమయానికి హాజరై ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించాలని తెలిపారు. క్రమశిక్షణతో,



ఐక్యతతో పనిచేస్తే పరకాల మున్సిపాలిటీలో బీజేపీ అభ్యర్థుల గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో పాల్గొన్న కార్యకర్తలు అందరూ పార్టీ విజయాన్ని లక్ష్యంగా చేసుకొని సమష్టిగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.వీరితోపాటు పరకాల నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ ఖాళి ప్రసాద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెసరు విజయచందర్ రెడ్డి, డాక్టర్ సంతోష్, పరకాల టౌన్ అధ్యక్షులు గాజుల నిరంజన్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మేకల రాజవీరు, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కందిమల్ల మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శులు జయంత్ లాల్, మేఘనాథ్ దేవనూరి, జిల్లా నాయకులు సత్యనారాయణ, మహిళా నాయకురాలు వినిశెట్టి శారద, వేముల సుధారాణి మరియు తదితర మరియు విధమోర్చాల నాయకులు కార్యకర్తలు స్థానికులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్,బీజేపీ పార్టీల నుంచి కాంగ్రెస్ లోకి చేరికలు

**కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు,జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్**



వర్ధన్నపేట ప్రతినిధి, జనవరి 20,తరంగాలు: వర్ధన్నపేట పట్టణ పరిధిలోని డిసి తండా 6వ వార్డుకు చెందిన బిఆర్ఎస్, బీజేపీ పార్టీల నుంచి పలువురు కార్యకర్తలు మంగళవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గారు మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు మేలు చేస్తున్నాయని అన్నారు.రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించేందుకు కొత్తపాత అనే తేడాలు లేకుండా అందరూ ఐక్యంగా, సమన్వయంతో పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలను ప్రజాప్రతినిధులుగా పరిష్కరించే బాధ్యత కాంగ్రెస్ పార్టీదేనని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ టెస్కాబ్ ఛైర్మన్ మార్నేనీ రవీందర్ రావు, టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు,టౌన్ అధ్యక్షుడు మైస సురేష్, అనిమిరెడ్డి కృష్ణారెడ్డి, స్థానిక నాయకులు దేవేందర్, తారాభాయి, శ్రీధర్ తో పాటు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు



# ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**హసన్ పర్తి ఈటిసిలో సర్పంచుల శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్**



హనుమకొండ ప్రతినిధి,20 జనవరి, తరంగాలు: పంచాయతీరాజ్ చట్టం ప్రకారం సర్పంచులు తమ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల కేంద్రంలోని టిటిడిసిలో ఉన్న విస్తరణ శిక్షణ కేంద్రం ( ఎక్స్టెన్షన్ ట్రైనింగ్ సెంటర్ – ఈ టి సి )లో నూత నంగా ఎన్నికైన సర్పంచులకు అధికారాలు, విధులు, బాధ్యతలు, పరిమితులపై ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం కొనసాగుతుండగా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ నెల 19 నుండి 23వ తేదీ వరకు జిల్లాలోని ఐదు మండలాలైన భీమదేవరపల్లి, కమలాపూర్, నడికూడ, ఆత్మకూరు, శాయంపేట మండ లాలకు చెందిన 103 మంది సర్పంచులకు గ్రామ పంచాయతీల నిర్వహణలో సర్పం చుల విధులు, బాధ్యతలు, తదితర అంశా లపై శిక్షణ కార్యక్రమం రెండో రోజు కొనసాగగా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. శిక్షణ కార్యక్రమంలో పాల్గొంటున్న సర్పంచ్ లతో కలెక్టర్ మాట్లాడారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి సర్పంచులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. గ్రామాలను అభివృద్ధిలో ముందు నిలిపి మంచి పేరును తీసుకురావాలన్నారు. సంబంధిత గ్రామా లలో పారిశుధ్య నిర్వహణపై సర్పంచులు దృష్టి పెట్టాలని సూచించారు. ప్రభుత్వ నియ మాలకు అనుగుణంగా సర్పంచులు తమ విధులు బాధ్యతలను నిర్వర్తించాల న్నారు. పంచాయతీరాజ్ చట్టం ప్రకారం సర్పంచులు పనిచేయాలన్నారు. గ్రామాలను స్వచ్ఛ తెలంగాణ దిశగా కృషి చేయాల న్నారు. గ్రామాల అభివృద్ధి రూపురేఖలు సర్పం చులతో సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, ఈటీసీ ప్రిన్సిపల్ కౌసల్య దేవి, డీఎల్పీవోలు రవిబాబు, గంగా భవాని, ఎంపీడీవోలు రామకృష్ణ, అనిల్ కుమార్, ఎంపీవోలు రంగా చారి,చేతన్ కుమార్, రంజిత్, యోగితా, మార్గవి, ఐఈసీ కోఆర్డినేటర్ సంపత్ కుమార్, తదితరులతో పాటు సర్పంచ్ లు పాల్గొన్నా



# డోర్నకల్ మున్సిపాలిటీ ఎన్నికల ఇంచార్జిగా వన్నాల వెంకట రమణ

**డోర్నకల్ మున్సిపాలిటీ ఎన్నికల సన్నాహక సమావేశం**



డోర్నకల్ ప్రతినిధి, జనవరి 20,తరంగాలు : రాబోయే మున్సిపల్ ఎన్నికల నిమిత్తం డోర్నకల్ మున్సిపాలిటీ ఇంచార్జి గా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణను నియమించారు.మంగళవారం డోర్నకల్ మున్సిపాలిటీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కళ్యాణ్ నాయక్, జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లుతో కలిసి డోర్నకల్ మున్సిపాలిటీ ఎన్నికల ఇంచార్జ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ పాల్గొన్నారు.సమావేశాన్ని ఉద్దేశించి వన్నాల వెంకట రమణ మాట్లాడుతూడోర్నకల్ మున్సిపాలిటీ లోని 15 వార్డు లకు గాను మున్సిపల్ వార్డులకు కమిటీలను ఏర్పాటు చేసుకుని, పార్టీ ఆదేశాలమేరకు డోర్నకల్ మున్సిపాలిటీ ఎన్నికల సమావేశంలో నరేంద్ర మోదీ పథకాలను ప్రతి ఇంటికి చేర్చి పార్టీ యొక్క గెలుపుకు అందరూ కృషి చెయ్యాలని , ప్రతి మున్సిపల్ వార్డులో ఎన్నికల మేనేజ్మెంట్ కమిటీ గా 9 మంది సభ్యులను ఏర్పాటు చేసుకుని, అన్ని వర్గాలవారిని కమిటీలో చేర్చాలని,ప్రతి ఒక్క ఓటరును గుర్తించి వారిని కలిసేన తగిన ప్రణాళిక రూపొందించాలని, స్వస్థలం లేని వారిని ఓటు హక్కు వినియోగించేలా కృషి చేసి బీజేపీ పార్టీ అభ్యర్థులు భారీ మెజారిటీ గెలిపించేల పక్క ప్రణాళిక సిద్ధం చెయ్యాలని వెంకట రమణ అన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ ఇంచార్జ్ అశోక్, రూరల్ అధ్యక్షులు గణేష్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్, జిల్లా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# శాస్త్రీయ పద్ధతిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

**ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు**





వర్ధన్నపేట ప్రతినిధి, జనవరి 20,తరంగాలు : ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు నాణ్యమైన ప్రమాణాలతో, శాస్త్రీయ పద్ధతిలో ఇళ్లను నిర్మించుకోవాలని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కె.ఆర్. నాగరాజు సూచించారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఇంటి నిర్మాణ విధానంపై అవగాహన కల్పించారు. పునాది నుండి స్లాబ్ వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తక్కువ స్థలంలో గాలి--వెలుతురు సమృద్ధిగా వచ్చేలా ఉత్తమమైన హౌస్ ప్లాన్?లను ప్రొజెక్టర్ ద్వారా వివరించారు.ప్రభుత్వం అందిస్తున్న నిధులను దుర్వినియోగం చేయకుండా, దశలవారీగా పనులు పూర్తి చేస్తూ ప్రతి పేద కుటుంబానికి పటిష్టమైన, దీర్ఘకాలిక సొంతింటిని అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే నాగరాజు ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ టెస్కాబ్ ఛైర్మన్ మార్నేనీ రవీందర్ రావు, టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, టౌన్ అధ్యక్షుడు మైస సురేష్, అనిమిరెడ్డి కృష్ణారెడ్డి తో పాటు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI. TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper
బుధవారం 21, జనవరి 2026

# పేద ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట

**వర్ధన్నపేటలో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు**



వర్ధన్నపేట ప్రతినిధి, జనవరి 20,తరంగాలు : పేద ప్రజల ఆరోగ్యానికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని వరదలు పేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజల దీర్ఘకాలిక ఆరోగ్య అవసరాలను దృష్టిలో పెట్టుకుని వర్ధన్నపేట టౌన్ పరిధి లోని పల్లె బాట సమీపంలో సుమారు రూ.28 కోట్ల వ్యయంతో 100 పడకల ఆధునిక ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కె.ఆర్. నాగరాజు మంగళవారం భూమిపూజ చేశారు. ఈ ఆధునిక ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణంతో వర్ధన్నపేటతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు మరింత సమీపంలో అందుబాటులోకి రానున్నాయి. అత్యవసర చికిత్సలు, ప్రత్యేక వైద్య విభాగాలతో ఈ ఆసుపత్రి ప్రజల ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషించనుంది. ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో ఇది ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలవనుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ టెస్కాబ్ ఛైర్మన్ మార్నేనీ రవీందర్ రావు, టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, టౌన్ అధ్యక్షుడు మైస సురేష్, అనిమిరెడ్డి కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, మండల అధ్యక్షురాలు మరుపట్ల అరుణ సాయి, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు





# పేద కుటుంబాలకు కళ్యాణలక్ష్మి ఆర్థిక భరోసా

**కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు**



వర్ధన్నపేట ప్రతినిధి, జనవరి 20, తరంగాలు :పేద కుటుంబాలకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఆర్థిక భరోసాగా నిలుస్తున్నాయని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. వర్ధన్నపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కె.ఆర్. నాగరాజు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల కింద చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట టౌన్ మరియు వర్ధన్నపేట మండల పరిధిలోని 22 మంది అర్హులైన లబ్ధిదారులకు మొత్తం రూ. 22,02,552 విలువైన చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలు ఆర్థిక భారంగా మారకూడదనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి కీలక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. ఈ పథకాలు పేద, బలహీన వర్గాల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ, ఆడబిడ్డల భవిష్యత్తుకు బలమైన ఆధారంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వము అందిస్తున్న సహాయాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకొని లబ్ధిదారులు తమ పిల్లల వివాహాలను గౌరవప్రదంగా నిర్వహించుకోవాలని సూచించారు. అర్హులైన ఒక్కరూ సంక్షేమ పథకాల నుంచి వంచితులుగా ఉండకూడదనే ఉద్దేశంతో అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను సమాంతరంగా ముందుకు తీసుకెళ్తూ, ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా తన వంతు పూర్తి బాధ్యతతో కృషి కొనసాగిస్తానని ఎమ్మెల్యే నాగరాజు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ టెస్కాబ్ ఛైర్మన్ మార్నేనీ రవీందర్ రావు, టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, టౌన్ అధ్యక్షుడు మైస సురేష్, అయినవోలు దేవాలయ చైర్మన్ కమ్మగొని ప్రభాకర్ గౌడ్, అనిమిరెడ్డి కృష్ణారెడ్డి, మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్,సర్పంచ్ చీటూరు రాజు, తాహాసిల్దార్ విజయసాగర్ తో పాటు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు...







# గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**

వరంగల్ ప్రతినిధి, 20 జనవరి, తరంగాలు: గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిసిపి అంకిత్ కుమార్ తో కలసి అన్ని శాఖల అధికారులతో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై కలెక్టర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఖుష్ మహల్ వద్ద నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవం సందర్భంగా.. చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఆయా శాఖల వారీగా అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా వేడుకలు సజావుగా జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. జిల్లా కేంద్రంలో వేడుకలు నిర్వహించ నున్నందున అందుకనుగుణంగా వేదిక, సీటింగ్ ఏర్పాట్లను పక్కాగా చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రొటోకాల్ ను అనుసరిస్తూ అతిథులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు. జాతీయ భావన పెంపొందేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ చికిత్స అందించేలా వైద్య బృందాన్ని, అగ్నిమాపక యంత్రాన్ని వేడుక స్థలం వద్ద అందుబాటులో ఉంచాలన్నారు. ఈ నెల 25 లోగా ప్రశంసా పత్రాలు సిద్ధం చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ.. వేడుకలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ ఓ విజయలక్ష్మి,జెడ్పి సీఈఓ రామిరెడ్డి, ఆర్డిఓలు సుమా, ఉమారాణి, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు





# అగ్రంపహాడ్ జాతర ప్రాధాన్యత పెంచే విధంగా చర్యలు తీసుకోవాలి

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**
**తుది దశకు చేరుకున్న జాతర ఏర్పాట్లు**
**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**
**అగ్రంపహాడ్ జాతర ప్రాంగణంలో ం**
**జాతర ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే, కలెక్టర్ సమీక్ష**

హనుమకొండ ప్రతినిధి,20 జనవరి, తరంగాలు: మినీ మేడారంగా ప్రసిద్ధి చెందిన అగ్రంపహాడ్ జాతర ప్రాధాన్యతను పెంచే విధంగా ఏర్పాట్లను సంబంధిత శాఖల అధికారులు పూర్తిచేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం అగ్రం పహాడ్ జాతర ప్రాంగణంలో అగ్రంపహాడ్ శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ లు సమీక్షించారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో ఇప్పటివరకు చేపట్టిన పలు అభివృద్ధి పనులు, ఏర్పాట్లను ఎమ్మెల్యే, కలెక్టర్ పరిశీలించారు. జిల్లా కలెక్టర్ తో కలిసి దేవాదాయ, రెవెన్యూ, విద్యుత్తు, వైద్య పంచాయతీ రాజ్, ఆర్డబ్ల్యూఎస్, పోలీస్ శాఖల తోపాటు ఎక్సైజ్ , అగ్నిమాపక, సాగునీటిపారుదల, మత్స్యశాఖ అధికారులతో శాఖల వారీగా పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ అన్ని శాఖలు సమన్వయంతో కలిసి జాతరను విజయవంతం చేసే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. లక్షలాది మంది భక్తులు శ్రీ సమ్మక్క సారలమ్మలను దర్శించుకుంటారని అందుకు తగిన ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలన్నారు. హెల్ప్ డెస్క్, కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. జాతరలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు 24 గంటలు పనిచేసే విధంగా సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. మహిళల సౌకర్యార్థం డ్రెస్సింగ్ రూమ్ లు ఏర్పాటు చేయాలని తెలిపారు. అదేవిధంగా నిరంతర విద్యుత్ సరఫరా కోసం ఇప్పటికే విద్యుత్ శాఖ ద్వారా 160 కిలోవాట్ల నాలుగు విద్యుత్ ట్రాన్స్ఫర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, విద్యుత్ అధికారులు నిరంతరం విద్యుత్ అదేవిధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ శాఖల ద్వారా చేపట్టిన అంతర్గత రోడ్లు పూర్తి కావడం జరిగిందని అవసరమైనచోట రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్ల పొదలను తొలగించాలని, రోడ్డు డివైడర్లకు కలరింగ్ చేయాలని అన్నారు. ప్రధాన కూడలి తోపాటు రోడ్డు ఇరువైపులా విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఇరిగేషన్ శాఖ ద్వారా 15 స్నాన ఘట్టాలను ఏర్పాటు చేయడం జరిగిందని, కెనాల్ నందు ఉన్న చెత్తను తొలగించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. పార్కింగ్ ప్లేస్ తోపాటు బస్టాండ్, గద్దెల ప్రాంగణం వద్ద పూర్తిస్థాయిలో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణ కోసం 152 మంది పారిశుద్ధ్య కార్మికులను కేటగిరీలుగా చేసి 24 గంటల పాటు శానిటేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు భక్తుల రద్దీని బట్టి మరింతమంది పారిశుద్ధ్య కార్మికులను తీసుకునేందుకు ఎంపీడీవోను ఆదేశించారు వైద్య ఆరోగ్యశాఖ ద్వారా ఐదు మెడికల్ క్యాంపు లను ఏర్పాటు చేయడం జరిగిందని, మెడికల్ క్యాంపు నందు వ్యాక్సిన్ లతో పాటు ఇతర అత్యవసర మందులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. ఆత్మకూరు నందు ప్రత్యేకంగా 10 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు పోలీస్ శాఖ ద్వారా కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడంతో పాటు 150 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతరం ఎటువంటి అవాంఛనీయ ఘటన లు జరగకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. భక్తులకు దర్శనానికి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు గాను వీఐపీ వాహనాలను కూడా పార్కింగ్ స్థలాలలో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులకు ఆయన సూచించారు. జాతరకు ఆర్టీసీ ద్వారా ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జాతర ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేసినందున సంబంధిత శాఖ అధికారులను అభినందించారు. ఇదే స్ఫూర్తితో జాతర పూర్తి అయ్యేవరకు అధికారులు సమన్వయంతో పనిచేసి జాతరను విజయవంతం చేయాలని అధికారులను కోరారు. జాతర సమయంలో భక్తులు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా ఉండేందుకుగాను ఆయా శాఖల అధికారులు నిరంతరం ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ విజయవంతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి నాగేశ్వర రావు, పరకాల ఆర్డిఓ డాక్టర్ కన్నం నారాయణ, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, పరకాల ఏసీపీ సతీష్ బాబు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ ఈఈ ఆత్మారాం, సాగునీటిపారుదల శాఖ ఈఈ సునీత, ఆత్మకూర్ తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, అగ్రం పహాడ్, అక్కంపేట సర్పంచులు మహేందర్, సాంబయ్య, ఇతర శాఖల శాఖ అధికారులు, సమ్మక్క సారలమ్మ పూజారులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు





# భారత్ విభిన్న సంస్కృతుల నిలయం

**అడిషనల్ కలెక్టర్ ఎన్.రవి**

వరంగల్ ప్రతినిధి, జనవరి 20,తరంగాలు : భారత్ విభిన్న సంస్కృతుల నిలయంఅని అడిషనల్ కలెక్టర్ ఎన్.రవిఅన్నారు.మంగళవారం మై భారత్ – – వరంగల్, యువజన వ్యవహారాలు,క్రీడల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంతర్రాష్ట్ర యువజన మార్పిడి కార్యక్రమం బాలసముద్రంలోని యూత్ హాస్టల్ లో ఘనంగా ప్రారంభమైంది. కర్ణాటక రాష్ట్రం నుండి 40 మంది యువతీ యువకులు తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సంప్రదాయాలను తెలుసుకోవడం, చారిత్రక ప్రదేశాలను సందర్శించి వాటి ప్రాముఖ్యతను గురించి అవగాహన చేసుకోవడం, వారి సంస్కృతి సాంప్రదాయాలను స్థానిక యువతకు తెలియపరచడం, జాతీయ సమైక్యత ను పెంపొందించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం. ఈ కార్యక్రమం 20 జనవరి నుంచి 24 జనవరి వరకు నిర్వహించబడనుంది. ఈ ప్రారంభ కార్యక్రమానికి మై భారత్ -- వరంగల్ ఉప సంచాలకులు చింతల అన్వేష్ అధ్యక్షత వహించగాఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎన్. రవి, అదనపు కలెక్టర్, హనుమకొండ జిల్లా, యువతను ఉద్దేశించి మాట్లాడుతూభారతదేశ యువత జాతీయ నిర్మాణ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని, స్వామి వివేకానందుల ఆదర్శాలను అనుసరించాలని పిలుపునిచ్చారు. ప్రతి భారత యువకుడు ఇతర మతాలు, సంస్కృతులను గౌరవిస్తూ, ఎలాంటి ద్వేష భావాలు లేకుండా ఐక్యతతో జీవించాలని సూచించారు. ఇటువంటి అంతర్రాష్ట్ర యువజన మార్పిడి కార్యక్రమాలు యువతలో సోదరభావాన్ని పెంపొందించి, జీవితాంతం ఆనందంగా జీవించే శక్తిని ఇస్తాయని అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితుడిగా హాజరైన మండల పరశురాములు, జాతీయ యువజన అవార్డు గ్రహీత (భారత ప్రభుత్వం), మాట్లాడుతూ ---విద్యాభ్యాస దశలోనే యువతను గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల్లో ప్రభుత్వం ఏమిటి, వాటిని ఎలా పరిష్కరించాలి అనే అవగాహన యువతకు రావాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఈ.వి. శ్రీనివాస్ రావు, రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ సభ్యులు, ఇండియన్ రెడ్ క్రాస్ ఈ కార్యక్రమంలో ఏ. శ్రీనివాస్ కుమార్, జిల్లా ఖజానా అధికారి, తహసీల్దార్ రవీందర్ రెడ్డి, హనుమకొండ తహసిల్దార్ రవీందర్ రెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ రంజిత్ కుమార్,జాతీయ యువజన అవార్డు గ్రహీతలు అకులపల్లి మధు, సూపర్డెంట్ దేవి లాల్ వాలెంటర్లు సురేష్, నవీన్,కర్ణాటక రాష్ట్ర యువజన ప్రతినిధులు,స్థానిక యువజన సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పేద ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట



జాతీయ దిన పత్రిక తరంగాలు
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper



# ప్రజలకు మెరుగైన వసతులు అందించడమే లక్ష్యం

## వర్ధన్నపేట అభివృద్ధికి రూ.15 కోట్ల నిధులతో శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు, జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి








వర్ధన్నపేట ప్రతినిధి, జనవరి 20,తరంగాలు : వర్ధన్నపేట పట్టణాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. పట్టణంలోని సి.సి. రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సరఫరా వంటి ప్రాథమిక సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే దిశగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే నాగరాజు అన్నారు.వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో మౌలిక వసతుల అభివృద్ధికి ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు రూ.15 కోట్ల వ్యయంతో చేపట్టనున్న సి.సి. రోడ్లు, డ్రైనేజీలు మరియు ఇతర అభివృద్ధి పనులకు మంగళవారం వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు మాట్లాడుతూ వర్ధన్నపేట పట్టణాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసి ప్రజలకు అన్ని విధాలా మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే తన జీవిత లక్ష్యమని తెలిపారు. పట్టణ పరిధిలో సి.సి. రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సరఫరా, విద్యుత్ సదుపాయాలు వంటి ప్రాథమిక అవసరాలపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన రూ.15 కోట్ల నిధులను ప్రజల అవసరాలకు అనుగుణంగా పూర్తిస్థాయిలో వినియోగిస్తామని స్పష్టం చేశారు.చేపట్టే ప్రతి అభివృద్ధి పనిలో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే, పనుల్లో నిర్లక్ష్యం, అవకతవకలు సహించబోమని హెచ్చరించారు. నిర్ణీత గడువులో పనులు పూర్తి చేసి ప్రజలకు త్వరగా ఉపయోగంలోకి తీసుకురావాలని సూచించారు. వర్ధన్నపేట పట్టణాన్ని శుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దే దిశగా తన వంతు బాధ్యతగా నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.నియోజకవర్గ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే తన లక్ష్యమని, ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు. అభివృద్ధి విషయంలో పార్టీ భేదాలు పక్కన పెట్టి అందరూ కలిసి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి వర్ధన్నపేటను ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు ధీమా వ్యక్తం చేశారు.వార్తలు రాసేముందు మీడియా ప్రతినిధులు బాధ్యతాయుతంగా వ్యవహరించావార్తలు రాసేముందు మీడియా ప్రతినిధులు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజ్ స్పష్టం చేశారు.మంగళవారం వర్ధన్నపేట పురపాలక సంఘం పరిధిలో రూ.15 కోట్ల నగరాభివృద్ధి నిధులతో చేపట్టనున్న వివిధ మౌలిక వసతుల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారుసోషల్ మీడియా వేదికగా కాంగ్రెస్ పార్టీపై, రాష్ట్ర ప్రభుత్వంపై జరుగుతున్న తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, సోషల్ మీడియా నాయకులు అప్రమత్తంగా ఉండి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారసోమవారం ఎంఎంఆర్ ఫంక్షన్ హాల్?లో మహిళలకు రుణమాఫీ చెక్కులు, సీఎంఆర్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి హాజరైన సందర్భంగా మహిళలు పలు సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో జరుగుతున్న అవకతవకలు, వర్ధన్నపేటలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం, చెరువులో నీరు లేక రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై మహిళలు ప్రశ్నించారని చెప్పారు.ఈ అంశాలను వక్రీకరించి సోషల్ మీడియాలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో గెలవదని అబద్ధపు ప్రచారాలు చేయడం సరికాదని ఎమ్మెల్యే మండిపడ్డారు. ఉప్పరపల్లి క్రాస్ వద్ద వంద పడకల ఆసుపత్రి నిర్మాణంతో తమకు ఎలాంటి వ్యక్తిగత లాభం లేదని, అక్కడ తమకు రియల్ ఎస్టేట్ భూములు లేవని స్పష్టంగా తెలిపారు. అలాగే ఇసుక వ్యాపారుల నుంచి తాము ఎలాంటి రుసుములు వసూలు చేయడం లేదని, కావాలని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారగత 15 ఏళ్లుగా వర్ధన్నపేట నియోజకవర్గంలో చేయలేని అభివృద్ధిని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపుతోందన్నారు. గతంలో మూడు టర్ములు ఎమ్మెల్యేగా పనిచేసిన వారు నియోజకవర్గానికి ఏం చేశారో ప్రజలు ప్రశ్నించాల్సిన అవసరం ఉందన్నారుకాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని పేర్కొంటూ, కావాలని బ్రాహ్మణ సంఘాలను భూములు పోతాయని రెచ్చగొట్టడం సరికాదన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు తండాలను మున్సిపాలిటీ నుంచి వేరుచేసే ప్రక్రియ కొంత ఆలస్యమైందని, ఎన్నికల అనంతరం మంత్రి సీతక్క చొరవతో తండాలను గ్రామ పంచాయతీలుగా చేస్తామని హామీ ఇచ్చారు.రానున్న మున్సిపల్ ఎన్నికల్లో 9 కౌన్సిలర్ స్థానాలను గెలిచి చైర్మన్ పదవిని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో పాత--కొత్త విభేదాలు లేకుండా అందరినీ కలుపుకొని ముందుకు సాగుతామని తెలిపారు.సోషల్ మీడియాలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు స్పందించకపోతే తానే సమాధానం చెప్పుకోవాల్సి వస్తుందని ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు హెచ్చరించారుఈ కార్యక్రమంలో మాజీ టెస్కాబ్ ఛైర్మన్ మార్నెనీ రవీందర్ రావు, టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, టౌన్ అధ్యక్షుడు మైస సురేష్, అనిమిరెడ్డి కృష్ణారెడ్డి, కమిషనర్ సుధీర్ కుమార్ తో పాటు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు




# ఖమ్మం లో ఇంపోర్టెడ్ రోబోటిక్ మోకాలి మార్పిడి సర్జరీ




## స్తంబాద్రి ఆసుపత్రి డాక్టర్స్

ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 20 తరంగాలు : ఇంపోర్టెడ్ రోబోటిక్ మోకాలి మార్పిడి సర్జరీ ఇక నుండి హైదరాబాద్ నగరానికి వెళ్ళవసిన అవసరం లేదని స్తంబాద్రి ఆసుపత్రి డాక్టర్స్ అనిల్, సురేష్, రాఘవేంద్ర,హర్ష తేజ,సుమంత్ అన్నారు. మంగళవారం ఖమ్మం నగరం నెహ్రూ నగర్ స్తంబాద్రి హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ..ఉమ్మడి ఖమ్మం జిల్లా లోనే మొట్ట మొదటి ఇంపోర్టెడ్ రోబోటిక్ మోకాలి మార్పిడి సర్జరీవిజయవంతంగా నిర్వహించామని తెలిపారు.ఖమ్మం స్తంభాద్రి హాస్పిటల్లో ప్రముఖ సీనియర్ రోబోటిక్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్మేదరమెట్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లాలోనే మొట్టమొదటి అత్యాధునికఇంపోర్టెడ్ రోబోటిక్ మోకాలి మార్పిడిని పట్వారి గూడెం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకి చెందిన పి కోటేశ్వరికి సర్జరీ విజయవంతంగా నిర్వహించారు.ప్రస్తుతం రోగి ఆరోగ్యం పూర్తిగా నిలకడగా ఉందని త్వరలో డిశ్చార్జ్ చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ ఇంపోర్టెడ్ రోబోటిక్ సర్జరీ ద్వారా రోగికి తక్కువ రక్తస్రావం తక్కువనొప్పిత్వరితగతిన కోలుకోవటం వంటి అనేక లాభాలు చేకూరినట్లు డాక్టర్ అనిల్కుమార్ మేదరమెట్ల తెలిపారు.లాభాపేక్ష లేకుండా ఆధునిక వైద్య సాంకేతికతనుగ్రామీణ,పట్టణ ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని లక్ష్యంతో ఈసర్జరీని స్తంభాద్రి హాస్పిటల్లో ప్రవేశపెట్టినట్లుపేర్కొన్నారు. డాక్టర్ గట్టినేనిసురేష్ న్యూరో సర్జన్ డాక్టర్ గుమ్మడి రాఘవేంద్ర యూరాలజిస్ట్ డాక్టర్ పేర్ల హర్షతేజ కార్డియాలజిస్ట్ డాక్టర్ కృష్ణ సుమంత్ జనరల్ ఫిజీషియన్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మొట్టమొదటిసారి రోబోటిక్ ఇంపోర్టెడ్ నీరిప్లేస్మెంట్ సర్జరీ చేసినందుకు ఆనందం వెలిబుచ్చారు.ఈ సందర్భంగా హాస్పిటల్ యాజమాన్యం మాట్లాడుతూ ఖమ్మం జిల్లా ప్రజలుఇకపై ఇటువంటి అత్యాధునిక ఇంపార్టెంట్ రోబోటిక్ మోకాలి శస్త్ర చికిత్స కోసంమహా నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండాఅత్యున్నత వైద్య సేవలు ఇక్కడే అందుబాటులో ఉంటాయని తెలిపారు.మహా నగరాలకు దీటుగా ఈ సర్జరీ నీ ఇక్కడ నిర్వహించినందుకు డాక్టర్మేదరమెట్ల అనిల్ కుమార్ తో పాటు స్తంభాద్రి హాస్పిటల్ వైద్య బృందాన్నిపలువురు అభినందించారు

# ఇసుక మాఫియా పై చర్యలేవి !

నర్సింహులపేట జనవరి 20 తరంగాలు మండలంలోని ఇసుక మాఫియా బహిరంగ హెచ్చరికలు ఉన్నా ఆగని అక్రమ ఇసుక దందా! నరసింహులపేట నుంచి హైదరాబాద్ వరకు లారీ లారీలుగా తరలింపు -- ఎవరి అండతో? ఆకేరు వాగు నుంచి అక్రమ తవ్వకాలౌ మండలాల్లో మాఫియా రాజ్యం! ఫోటోలు, ఆధారాలు ఉన్నా అధికారులు ఎందుకు మౌనం? పెద్ద మొత్తాల దందాలకు కప్పుచూపౌ చిన్న మొత్తాలకే పట్టివేతలు! చట్టం బలహీనులకేనా? బలవంతులకు వర్తించదా?అధికారులకు 100కు ఫోన్ చేసినా స్పందన లేదు -- మండల ప్రజల ఆవేదన!ఈ దందాలో ముందున్న కార్యకర్త ఎవరు? వెనుక ఉన్న పెద్ద లీడర్ ఎవరు?పర్మిట్ లేకుండానే ఇసుక తవ్వకాలౌ ప్రభుత్వ ఖజానాకు కోట్ల నష్టం! రాత్రివేళ డ్రంప్?లౌ పగలంతా అధికారుల నిద్ర! పట్టుబడితే డ్రైవర్?పై కేసౌ అసలు దందాదారుడిపై మౌనం ఎందుకు? మాటలు ఒకవైపౌ ప్రజల సంపద దోపిడీ మరోవైపు! అయ్యా ఎమ్మెల్యే డా. రామచంద్ర నాయకౌ ఈ ఫోటోకు సమాధానం ఎవరు ఇస్తారు? ప్రజల ప్రశ్న ఒక్కటే -- ఈ ఇసుక నిజంగా ఎవరిది?



# రఘుపతి పేట్ గ్రామాన్ని మండల కేంద్రంచేయాలి

## సిపిఐ నియోజకవర్గ ఇంచార్జి పులిజాల పరశురాములు.




కల్వకుర్తి.జనవరి 20 తరంగాలు ప్రతినిధికల్వకుర్తి మండల పరిధిలోని రఘుపతి పేట్ గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తూ కల్వకుర్తి నియోజక వర్గాన్ని జిల్లా కేంద్రం గా ఏర్పాటు చేయాలని సి.పి.ఐ. పార్టీ కల్వకుర్తి నియోజకవర్గ ఇంచార్జిపులిజాలపరశురాములు డిమాండ్ చేశారు,మంగళవారం ఉదయం కల్వకుర్తి సిపిఐ పార్టీకార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూమండల కేంద్రం చేయడానికి అన్ని సౌకర్యాలు కల్గిన రఘుపతిపేట్ .గ్రామాన్ని మండలకేంద్రంగాప్రకటించాలని గతంలో రిలే నిరాహార దీక్షలు పాలమూరు చౌరస్తాలో రాస్తారోకో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడితహసీల్దార్,ఆర్డీఓ,జిల్లాకలెక్టర్,అప్పటిఎమ్మెల్యే,ఎంపీ,ఎమ్మెల్సీ జిల్లా మంత్రులు,ఇన్ చార్జ్ మంత్రులు రాష్ట్ర ముఖ్య మంత్రి వరకు కూడా ఈవిషయాన్ని తీసుకెళ్తేఎవరూపట్టించుకోలేదని.ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి నన్ను ఎమ్మెల్యే గా గెలిపిస్తే రఘుపతి పేట్ గ్రామాన్ని మండల కేంద్రం ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.కానీ ఎమ్మెల్యే గెలిచిన తర్వాత మండల కేంద్రం చేయలేదు.ఈ ప్రాంత వాసి రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి రఘుపతి పేట్ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించి కల్వకుర్తి నియోజక వర్గాన్ని జిల్లా కేంద్రంగా ప్రకటించాలని అన్నారు.లేని పక్షం లో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామనిహెచ్చరించారు. ఈ సమావేశం లో సిపిఐ నాయకులు డాక్టర్ శ్రీనివాస్, ధార దాసు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి

## నిరసన తెలిపిన కేసముద్రం లారీ అసోసియేషన్




కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,జనవరి. 20, తరంగాలు: ఛాంబర్ ఆఫ్ కామర్స్,రైస్ మిలర్స్ అసోసియేషన్ అక్రమ వసూళ్ళకు పాల్పడుతున్న పట్టించు( కోవడం లేదని, దాన్ని వ్యతిరేకిస్తున్న లారీల యాజమాన్యన్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపిస్తూ మంగళవారం కేసముద్రం మున్సిపాలిటీలోని పూలే సెంటర్ లో కేసముద్రం లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రహదారికి అడ్డంగా లారీలను పెట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు అల్లి అశోక్, ఉపాధ్యక్షులు దారవత్ భీమా నాయక్,ప్రధాన కార్యదర్శి గుగులోత్ వీరన్నలు మాట్లాడుతూ... కేసముద్రం వ్యవసాయ మార్కెట్ లో లారీలకు సంబంధించిన ఎగుమతి దిగుమతి విషయమై గత జిల్లా కలెక్టర్,కేసముద్రం మార్కెట్ చైర్మెన్ లకు డిసెంబర్ 3 2021న లారీ వారి దగ్గర ఎగుమతి దిగుమతి రూపంలో ఎటువంటి వసుళ్ళు చేయరాదు అని అదేవిధంగా లారీ అసోసియేషన్ వారు చిట్టీలు,ఇతర ఖర్చుల రూపంలో ఎటువంటి రుసుము వసూలు చేయకూడదని ఆర్డర్ కాఫీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. అటువంటి ఆర్డర్ కాఫీని లెక్క చేయకుండా సుమారు ఒక్కొక్క లారీ దగ్గర రూ.5000 ల నుండి రూ. 6000 రూ వరకు ఛాంబర్ ఆఫ్ కామర్స్, రైస్ మిల్లర్స్ వసూళ్ళు చేస్తున్నారని ఆరోపణలు చేశారు. ఈవిషయంపై ఇదేం న్యాయం అని కేసముద్రం లారీ అసోసి యేషన్ ప్రశ్నించగా మీ లారీలు మాకు వద్దుఅని, ఇతర జిల్లాల నుండి లారీలు తిప్పించుకొని మా లారీలకు లోడింగ్ ఇవ్వకుండా మాపొట్ట కొడుతన్నారని ఉన్నారు.జిల్లా కలెక్టర్ ఈ విషయంపై దృష్టి సారించి తక్షణమే స్పందించి మాకు న్యాయం చేయండని ఈసందర్భంగా అసోసియేషన్ బాద్యులు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కోశాధికారి జలగం వెంకటేశ్వర రావు, సహాయ కార్యదర్శి చీరబోయిన యాకన్న, సభ్యులు మల్లేశం, సత్య నారాయణ, బిక్షపతి,బాలకృష్ణ, కుమార స్వామి,రాజు, దశరధం,శివాజి, శ్రీకాంత్, నాగరాజు, యాకుబ్,నాగరాజు, గోరెమియా,రవి,కిషోర్, సాయి,వెంకటేష్,చంటి, ప్రేమ్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## అనారోగ్యంతో బాధపడుతున్న

# కుటుంబానికి 5000 ఆర్థిక సాయం

## మాజీ మండల అధ్యక్షులు కానుగుల జోగయ్య.



కల్వకుర్తి జనవరి 20 తరంగాలు ప్రతినిధివెల్దండ మండల కేంద్రం చెందిన కర్నెకంటివెంకయ్యఅనారోగ్యంతోహైదరాబాదులోని మెడికేర్ హాస్పిటల్ లోచికిత్స పొందిక్షేమంగారాత్రిఇంటికిచేరుకున్నారువారి కుటుంబాన్ని బి ఆర్ ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు కానుగుల జోగయ్య కన్యాకుమారి వ్యక్తిగతంగా 5000 రూపాయలు నగదు ఆర్థిక సాయం అందజేశారు.వెంకయ్య వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నిరంజన్. సీనియర్ నాయకులు గోవర్ధన్ సింగ్. 12 వార్డ్ మెంబర్ సిరసనగండ్ల శేఖర్. లింగం ముదిరాజ్. మాజీ వార్డు సభ్యులు ఎన్నంనారాయణరెడ్డి. మావిళ్ళ గణేష్.పుష్పలత.పిల్లి సురేష్. పిల్లిశ్రీను.కర్నెకంటివెంకటయ్య.అరుణ్.బసన మోనిమల్లయ్య. గొడుగు వెంకటయ్య.తదితరులు పాల్గొన్నారు

# కేసముద్రం మున్సిపాలిటీ ఎన్నికలపై దిశా నిర్దేశం

### మున్సిపాలిటీ కౌన్సిలర్లను గెలిపించుకోవడమే ప్రధాన లక్ష్యం-టిపిసిసి ఓబీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల వీరన్న యాదవ్



కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా,ప్రతినిధి,జనవరి. 20, తరంగాలు:కేసముద్రం మున్సిపాలిటీలో ఎన్నికల నేపథ్యంలో టీపీసీసీ ఓబీసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల వీరన్న యాదవ్ పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశంచేశారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని కేసముద్రం విలేజ్ ఓం సాయి రైస్ మిల్లు ఆవరణలో కేసముద్రం విలేజ్ లో మున్సిపాలిటీ ఎన్నికల సన్నాహక సమావేశం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కీర్తి సురేందర్ అధ్యక్షతన జరుగగా ముఖ్య అతిథులుగా టీపీసీసీ ఓబీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల వీరన్న యాదవ్ పాల్గొన్నారు. కేసముద్రం విలేజ్ పరిధిలోని 5 వార్డులతో పాటుగా కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని మరో 11 వార్డులను గెలిపించేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పని చేసి గెలిపించి, మున్సిపాలిటీ చైర్మన్ సాధించి ముఖ్య మంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మురళీ నాయక్, ఎంపీ బలరాం నాయాక్, డీసీసీ



అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్ లకు బహుమతిగా అందించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా కిషన్ సెల్ అధ్యక్షులు తోట వెంకన్న, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మసాడి శ్రీనివాస్, మండల ఓబీసీ అధ్యక్షులు చిట్ల సంపత్, మండల ఎస్టీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీరా రమేష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కత్తెరశాల శ్రీనివాస్, గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్ల రవి, బ్లాక్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు బైరు వెంకన్న, మాజీ వార్డు సభ్యులు మేకల లచ్చుమ్మ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిల్లం చర్ల సతీష్, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎన్నామల మహేందర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు సోస్కండ్ల శుభాష్ రెడ్డి, నాయకులు అజ్మీరా దీప్ల, పెండ్యాల లక్ష్మన్, యాలపాటి యాకుబ్ రెడ్డి, గుండు లక్ష్మి నారాయణ, గుగులోత్ వీరమ్మ, వంకుడోత్ కమలీ, భాషబోయిన వెంకన్న, కీర్తి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

### నిరంకుశ పాలన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి త్వరలోనే భూస్థాపితం చేస్తాం మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్.

కల్వకుర్తి జనవరి 20 తరంగాలు ప్రతినిధి

కడ్తాల్ మండల కేంద్రంలో కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ మీడియాతో మాట్లాడుతూ ఫోన్ టాపింగ్ కేసు అని చెప్పి హరీష్ రావు ని ఇబ్బంది పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గుచేటుకడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ అయినా అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ మంత్రివర్యులు హరీష్ రావు ని అసెంబ్లీలో మంత్రులకు మరియు ముఖ్యమంత్రికి బుల్లెట్ లాంటి ప్రశ్నలు అడుగుతుంటే వాటికి సమాధానం చెప్పలేకఎలాగైనా కేసులోఇరికించిజవాబులనుతప్పించుకునేందుకు కుట్ర చేస్తుంది. కాంగ్రెస్ పార్టీకి దమ్ము ధైర్యం కనుక ఉంటే మా ఆరడుగుల నిజాయితీకి మారుపేరు పేరైనా మాజీ మంత్రివర్యులు హరీష్ రావు అసెంబ్లీలో మాటలను చూడండి ఆయన అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పండి. హరీష్ రావు ప్రజల పక్షాన అసెంబ్లీలో చట్టపరమైనప్రశ్నలనుఅడుగుతున్నారు. ఆయనను ఎలాగైనా అసెంబ్లీలో రాకుండా చేసి మీ యొక్క కాంగ్రెస్ పార్టీ దుర్బుద్ధి చూపాలని ప్రయత్నం తప్పఆయనతప్పుచేయలేదని మీకు కూడా తెలుసు ఒక్కసారి గతం తొవ్వుకోండి మీరు ఎన్ని తప్పులు చేశారు. ఎన్నిసార్లు కేసులు కు వెళ్లి జైలుకు వెళ్లొచ్చారో గుర్తు చేసుకోండి అంతేకానీ తప్పుడు కేసులు బనాయించి అక్రమ కేసులు పెడితే బిఆరచవతీతీచస్ నాయకులు కార్యకర్తలు చూస్తూ ఊరుకోరు అని అన్నారు



# అరైవ్ అలైవ్ అనేది కేవలం ఒక నినాదంగా ఉండకూడదు




ఏన్కూరు :రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి భాధ్యతఏన్కూరు సంధ్యభాగస్వామ్యంతో ఒక ఉద్యమంలా ముందుకు సాగాలని ఏన్కూరు సంధ్య అన్నారు. రోడ్డు ప్రమాదాల కారణంగా జరుగుతున్న ప్రాణనష్టాన్ని తగ్గించి, ప్రతి ప్రయాణికుడు సురక్షితంగా గమ్యానికి చేరాలనే ఉద్దేశంతో తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన'అరైవ్ అలైవ్' అనే ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా అవగాహన కార్యక్రమాన్ని సిపి సునీల్ దత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి వ్యక్తి సురక్షితంగా ఇంటికి చేరాలన్న ఆశ వారి కుటుంబ సభ్యుల్లో ఉంటుందని, రోడ్డు ప్రమాదాల్లో ప్రాణ నష్టం జరిగితే, ఆ కుటుంబాల బాధను ఎవరూ తీర్చలేరని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలు యాదృచ్ఛికంగా జరగవని, మన నిర్లక్ష్యం, అతివేగం వల్లే ఎక్కువగా జరుగుతాయని తెలిపారు. ప్రధానంగామద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అనేక కుటుంబాలు తమ ప్రధాన ఆదారాన్ని కోల్పోయి వీధిన పడుతున్నాయని, వాహనాల డ్రైవర్లు ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానానికి చేర్చే బాధ్యతను గుర్తుంచుకోవాలని తెలిపారు. మొబైల్ ఫోన్ వినియోగం, అతివేగం, రాంగ్ రూట్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ చేయవద్దని విజ్ఞప్తి చేశారు. మీ కోసం మీ కుటుంబ సభ్యులు ఇంటివద్ద ఎదురు చూస్తున్నారు అనే విషయాన్ని గుర్తుంచుకొని జాగ్రత్తగా ప్రయాణాలు చేయాలని సూచించారు. ప్రస్తుతం జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గణాంకాలను పరిశీలిస్తే, ఎక్కువ శాతం ప్రమాదాలు మానవ నిర్లక్ష్యం వల్లే జరుగుతున్నాయని తెలిపారు. గ్రామాలు, పట్టణాలు, మండల కేంద్రాలు, జాతీయ రహదారులు, ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు, బస్టాండ్లు, ఆసుపత్రులు, పరిశ్రమలు, మార్కెట్ ప్రాంతాలు, దేవాలయాలు, ప్రార్థనా మందిరాలు, ఫంక్షన్ హాళ్లు వంటి చోట్ల ప్రజలను నేరుగా కలుసుకుని అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. విద్యార్థులు, యువతే మార్పుకు నాంది రోడ్డు భద్రతపై యువతలో చైతన్యం వస్తే సమాజం మొత్తం మారుతుందన్న నమ్మకంతో విద్యార్థులు, యువకులపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నామని తెలిపారు.

## అధికారులు కుర్చీలపై కటిక నేలపై కూర్చుంటున్న అంగన్వాడీ కార్యకర్తలు

### పాదరక్షలు కుర్చీలుగా మార్చిన అంగన్వాడీ కార్యకర్తలు

మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,జనవరి. 20, తరంగాలు :మహబూబాబాద్ ఐసిడిఎస్ కార్యాలయం ప్రతినెల ప్రాజెక్టుల మీటింగులు కొన్ని మండలాలకు నిర్వహించే కార్యక్రమం మంగళవారం నాడు సి డి పి ఓ కార్యాలయంలో ప్రాజెక్ట్ సమావేశంలో భాగంగా సుమారుగా 400 మంది పైన అంగన్వాడి కార్యకర్తలు సమావేశానికి హాజరు కాగా, వేదికను అలంకరించిన సంబంధిత మహిళ సూపర్వైజర్లు కుర్చీలలో ఆసీనులై సమావేశాన్ని నిర్వహిస్తూ , ప్రాజెక్ట్ సమావేశానికి వచ్చినటువంటి అంగన్వాడి మహిళలకు కుర్చీలు కూడా ఏర్పాటు చేయకపోవడంతో, ఆఫీసులో రాళ్లు రప్పలపై కటిక నేలపై సమావేశం సుమారుగా ఉదయం 10 గంటల నుండి మొదలుకొని పొద్దుందాక ఎండ ఉన్న చెట్ల కింద చాలీచాలని నీడతో సాయంత్రం సమయం వరకు నిర్వహించే (ప్రాజెక్టు కార్యక్రమం) అంగన్వాడీలకు కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేసేటటువంటి ప్రాజెక్ట్ కొరకు అంగన్వాడి మహిళలు జిల్లా వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో కార్యక్రమం వద్దకు చేరుకోగా వేదిక పైన అమర్చిన కుర్చీలలో సూపర్వైజర్ లు ఆసీనులై కార్యక్రమాన్ని





కొనసాగిస్తుండడంతో సమావేశానికి చేరుకున్న అంగన్వాడి మహిళలకు కూర్చోవడానికి కుర్చీలు ఏర్పాటు చేయక పోవడంతో వచ్చిన వారంతా ఎండలోనే నేలపైన రాళ్లరప్పల మధ్యన , ఆకాశం నుండి ఎండ బాధిస్తున్న, అంగన్వాడి మహిళలు వారి పాదరక్షణల పైన కూర్చున్న ఘటన మహబూబాబాద్ జిల్లాలో చోటుచేసుకుంది. సమావేశాన్ని నిర్వహించిన సంబంధిత అధికారినిలు వారి యొక్క తోటి మహిళలకు కూర్చోవడానికి కుర్చీలు, బయో టాయిలెట్స్, త్రాగడానికి నీరు ఏర్పాటు చేయకపోవడం బాధాకరం. సమావేశానికి వచ్చిన మహిళలలో కొందరు మోకాళ్ళ నొప్పులతో ఉన్నవారు ఇంటివద్ద నుండి మరతకుర్చీలను తెచ్చుకొని కూర్చుండడంతో, సమావేశంలో అంగన్వాడి మహిళల మధ్య కొందరు పైన ఇంకా కొందరు భూమి పైన కూర్చోవడంతో సమానత్వం కరువై తారతమ్యాలు దర్శనమిస్తున్నాయి. ఇకనైనా సంబంధిత అధికారిక యంత్రాంగం మహిళలకు పెద్దపీట వెయ్యకపోయినా పర్వాలేదు వారి యొక్క ఆత్మ గౌరవాన్ని కించపరచకుండా కనీస మౌలిక వసతులను ఏర్పాటు చేయవలసిందిగా జిల్లా అధికార యంత్రాంగాన్ని కోరడం జరుగుతుంది

## రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్



నర్సంపేట జనవరి 20 తరంగాలు: నల్లబెల్లి మండలం మూడు చెక్కలపల్లి గ్రామంలో సర్పంచ్ కవిత దేవు నాయక్ మంగళవారం లైన్ తండా టేకుల మేడ పోయే రోడ్డు పను లను ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ స్వరూప నెహ్రూజీ వార్డ్ మెం బర్లు రమేష్ రవీందర్ నరసింహ ప్రేమ్ కుమార్ లక్ష్మణ్ యాకోబ్ శ్రీను మాజీ సర్పం చులు మాజీ ఉపసర్పంచ్లు గ్రామ నాయ కులు శివారెడ్డి భక్ష బోడ సురేష్ హుస్సేన్ బొజ్జ రమేష్ చంద్రు నవీన్ ప్రవీణ్ బన్సీలాల్ తో పాటు పలువురు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుంచి బి ఆర్ఎస్ పార్టీలోకి చేరికలు.



కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, జనవరి. 20, తరంగాలు:బి ఆర్ఎస్ పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు మంకు యా కుబ్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ సమక్షంలో దన్నసరి 2వ వార్డు,3 వ వార్డుల నుండి,గోపాల శ్రీనివాస్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్( గూడూరు ) సహాయ కార్యదర్శి మరియు ఇందిరమ్మ కమిటీ చైర్మన్,ధారావత్ శోభన్ నాయక్ బీజేపీ మాజీ మండల అధ్యక్షులు,శీలం మునేష్ గౌడ్ ఓబీసీ అధ్యక్షులు. తండ సదానందం యాదవ్ యాదవ సంఘం



అధ్యక్షులు సీనియర్ నాయకులు,కొండ పరమేశ్వర్ ముదిరాజ్ ముదిరాజ్ యువజన నాయకులు,చీ నూరి రవి కాంగ్రెస్ నాయకుల,ఉబ్బవల్లి కృష్ణ ఇందిరమ్మ కమిటీ మెంబర్,గుగులోత్ శరత్ నాయక్ యువజన నాయకులు కాంగ్రెస్ పార్టీ నుండి బి ఆర్ఎస్ పార్టీ లోకి చేరడం జరిగినది.

#### మెప్మా ఆధ్వర్యంలో ఇందిరా

## కాంతి పథకం కింద మహిళలకు చీరల పంపిణీ

### ముఖ్యఅతిథిగా మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్



కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా,ప్రతినిధి,జనవరి. 20,తరంగాలు:కేసమ ్రదం మున్సిపాలిటీ అమీనాపురంలో మెప్మా ఆధ్వర్యంలో ఇందిరా కాంతి పథకం కింద మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ పాల్గొని వారి చేతుల మీదుగాచీరల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారు. గత బిఆరచవతీతీచస్ ప్రభుత్వంలో ఇచ్చినటువంటి నాణ్యత లేని చీరలు కాకుండా,కాంగ్రెస్ ప్రభుత్వం ఆడపడుచులకు మంచి నాణ్యత మైనటువంటి చేనేత చీరలను పంపిణీ చేయడం జరుగుతుంది. డ్వాక్రా గ్రూపులో ఉన్నటువంటి సభ్యులకే కాకుండా 18 సంవత్సరాలు నిండిన గ్రూపులో లేకున్నా అందరికీ చీరలు ఇవ్వడం జరుగుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తూ అన్ని పథకాలను మహిళల పేర్లు పెట్టడం, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనేటువంటి ఉద్దేశంతో మహిళా గ్రూపులకు ఆర్టీసీ బస్సులను అద్దెకిస్తూ వాటి ద్వారా వచ్చినటువంటి లాభాలను గ్రూపు సభ్యులకే చెందే విధంగా నిర్ణయం తీసుకొని, అదేవిధంగా సోలార్ విద్యుత్తు కూడా గ్రూపులకు కేటాయిస్తూ, మహిళ ఆర్థిక సాధికారత సాధించే విధంగా ప్రభుత్వం వారి వెన్నంటి ఉండడం చాలా గొప్ప విషయం. గత నాలుగు నెలల కాలంలో కేసముద్రం మండలంలోని డ్వాక్రా గ్రూపులకు రావలసిన పావులా వడ్డీని ఆరు కోట్ల 81 లక్షల రూపాయలను వారి ఖాతాలలో జమ చేయడం జరిగింది. అదేవిధంగా అమీనాపురంలో రెండు కోట్లతో స్త్రీ శక్తి భవనాన్ని నిర్మించడానికి నిధులను మంజూరు చేయడం జరిగింది అతి త్వరలో నిర్మాణం కూడా చేపట్టడానికి సన్నాహాగాలు చేస్తున్నాం. కేసముద్రం మున్సిపాలిటీ చేయడమే కాకుండా 300 నుంచి 400 కోట్ల రూపాయలను ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి సహాయ సహకారాలతో మంజూరు చేయించుకుని కేసముద్రం యొక్క అభివృద్ధిని పరుగులు పెట్టించడం జరుగుతుంది అని అన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించినట్లయితే మీ ప్రాంత అభివృద్ధిని మహిళా అభివృద్ధిని ఇండ్లు లేని అందరికీ ఇల్లు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటానని మీరు ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించవలసినదిగా కోరుచున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గంటా. సంజీవరెడ్డి,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, ఎమ్మార్వో వివేక్,డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, ఓబీసీ సెల్ రాష్ట్ర వర్కింగ్ చైర్మన్, మేకల వీరన్న,బండారు వెంకన్న ఎక్స్ మార్కెట్ చైర్మన్,నీలం దుర్గేష్ ముదిరాజ్ రాష్ట్ర నాయకులు,బట్టు శ్రీనివాస్ మాజీ సర్పంచ్, బండారు దయాకర్, పోలేపాక నాగరాజు, కళ్లెం శ్రీనివాస్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆయుభ్ ఖాన్,సామ సుధాకర్ రెడ్డి,జన్ను కట్టయ్య,ఇనుముల కర్ణాకర్,వేల్పుగొండ ఏలియా, లింగాల నేతాజీ,లాకావత్ బాలు నాయక్,ఆరిద్రపు శ్రీనివాస్,ఆరిద్రపు కుమార్,తరాల వీరేష్ యాదవ్,డాక్రా గ్రూప్ సిబ్బంది కొంగర రామ్మూర్తి,స్వర్ణలత అధిక సంఖ్యలో మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper



# మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లను గెలిపించుకోవడమే మన లక్ష్యం

## గ్రామ పార్టీ అధ్యక్షుడు పోలేపల్లి వెంకట్ రెడ్డి-రాష్ట్ర నాయకులు నీలం దుర్గేష్



కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా,ప్రతినిధి,జనవరి.20, తరంగాలు:జిల్లా,మండల కాంగ్రెస్ పార్టీ ఆదేశాలమేరకు కేసముద్రం మున్సిపాలిటీ కేసముద్రం విలేజ్ గ్రామ పరిధిలో గల7వ,8వ,9వ,10వ, 16వ, వార్డు కౌన్సిలర్ ల ఎన్నికలకు సంబంధించి గ్రామ కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశము గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోలేపల్లి వెంకట్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించి వార్డుల వారిగా కౌన్సిలర్ ఆశావాహుల అభ్యర్థుల వివరాలను నమోదు చేసుకుని జిల్లా కాంగ్రెస్ పార్టీకి పంపడం జరిగింది.ఈ సమావేశంలో అధ్యక్షులు వెంకట్ రెడ్డి మాట్లాడుతూ...పార్టీ నిర్ణయించి బీఫామ్ ఇచ్చిన అభ్యర్థులను గెలిపించాలని, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, శాసనసభ్యులు భూక్య మురళి నాయక్,ఎంపీ బలరాం నాయక్ ఆధ్వర్యంలో కోట్ల రూపాయలతో అభివృద్ధి శరవేగంగా జరుగుతున్న సందర్భంగా మన పరిధిలోని ఐదు కౌన్సిలర్లను గెలిపించి పార్టీకి ఇచ్చినట్లయితే మన గ్రామ అభివృద్ధి కూడా జరుగుతుందని అన్నారు.ఈ



కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నీలం దుర్గేష్,మార్కెట్ కమిటీ మెంబర్ సంకేపల్లి నారాయణరెడ్డి,పోలేపల్లి నెహ్రూ రెడ్డి,వేముల శ్రీనివాస్ రెడ్డి,గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి గుండు గోపాల్ , ఉపాధ్యక్షుల మాదాస్ సారంగం,సహాయ కార్యదర్శులు బుర్ర వెంకట రెడ్డి,కొమ్ము వెంకన్న,కోశాధికారి కొనతం కోటేశ్వర్, మండల పార్టీ ప్రచార కార్యదర్శి కాటం రామ్ రెడ్డి,మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్ కె అమీర్,ఎస్సీ సెల్ అధ్యక్షులు ఏడల్లి మల్లేశం,కిసాన్ సెల్ అధ్యక్షులు కమటం సురేందర్,మాజీ ఎంపీటీసీ బానోత్ సునీత,ఏలగలబోయిన అనిల్,కొల్లూరి శ్రీశైలం, ఎలచవతీతీచసి స్వామి, కొలిపకబాబు,వీరయ్య, కొప్పుల వెంకటరెడ్డి, చిల్లంచెర్ల సతీష్,కొలిపాక వెంకన్న,పందుల సారయ్య,బుర్ర నాగిరెడ్డి, రాంబాబు,మహేశ్, ఉపేంద్రాచరి,సోమయ్య శ్రీధర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# జంక్షన్ల వద్ద ప్రమాదాల నియంత్రణకు పూర్తి స్థాయి చర్యలు

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**సురక్షిత డ్రైవింగ్ తో రహదారి ప్రమాదాలను నివారించవచ్చు**

**ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలి**

**కలెక్టరేట్ లో రోడ్డు భద్రత కమిటీ చర్యల పురోగతిపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 20 తరంగాలు : జిల్లాలో ప్రమాదాలు అధికంగా జరిగే 30 జంక్షన్ ల వద్ద ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ నందు జంక్షన్ లు, ప్రధాన రహదారులపై జరిగే ప్రమాదాల నివారణకు రోడ్డు భద్రత కమిటీ చేపట్టిన చర్యల పురోగతిపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో 30 జంక్షన్ లలో 50 శాతం పైగా ప్రమాదాలు జరుగుతున్నట్లు గుర్తించామని, జంక్షన్ల వద్ద రోడ్డు భద్రతా ప్రమాణాలు చేపడితే ప్రమాదాలు నియంత్రించవచ్చని అన్నారు.30 జంక్షన్ల వద్ద వాహనాల వేగం తగ్గించేందుకు రంబుల్ స్ట్రిప్స్, లేన్ మార్కింగ్, రాత్రి వేళల్లో సరిగ్గా కనిపించేందుకు ఏర్పాట్లు, ఆక్రమణల తొలగింపు, జీబ్రా క్రాసింగ్, సైన్ బోర్డ్స్, బ్లింకర్స్ ఏర్పాటు వంటి చర్యలు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రోడ్డు భద్రత మాసోత్సవాల కార్యక్రమంలో 30 జంక్షన్ల వద్ద రోడ్డు భద్రతా చర్యలు చేపట్టడం



ప్రాధాన్యతగా తీసుకోవాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలలో ఒక వ్యక్తి చనిపోతే ఒక కుటుంబం తీవ్రంగా ప్రభావితం అవుతుందని, దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్క అధికారి ప్రత్యేక శ్రద్ధ పెట్టి జంక్షన్ ల వద్ద అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆరచవతీతీచ ఏ. పద్మశ్రీ, నేషనల్ హైవే ఇఇ యుగంధర్, పిడి దివ్య, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యం చేరాలి.




కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా,ప్రతినిధి, జనవరి. 20, తరంగాలు:కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో జ్యోతి బాబు పూలే సెంటర్ వద్ద స్థానిక ఎస్సై సీఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆటో డ్రైవర్లకు 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా, కేసముద్రం మండలం లో రోడ్డు భద్రతపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎసచవతీతీచ క్రాంతి కిరణ్, సిఐ సత్యనారాయణ పాల్గొని వాహనదారులకు రోడ్డు నిబంధనలపై కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎసచవతీతీచ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించి క్షేమంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా పోలీసులు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ప్రజలందరూ సహకరించి,కేసముద్రం ను ప్రమాద రహితంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్ల మీ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా ప్రమాదంలో పడేసిన వారవుతారని హెచ్చరించారు. గ్రామీణ రోడ్లపై అతివేగంతో వెళ్లడం, ఓవర్?లోడింగ్?తో ప్రయాణించడం వల్ల అధికంగా ప్రమాదాలు జరుగుతున్నాయని,వేగ నియంత్రణ పాటించాలని కోరారు.తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని, ఒకవేళ మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారి తల్లిదండ్రులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఈ అవగాహన సదస్సులో స్థానిక పోలీస్ సిబ్బంది, వాహనదారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులకు సన్మానం

జఫర్గడ్ ప్రతినిధి, జనవరి 21,(తరంగాలు):జనవరి 9 నుండి 11వ తేదీ వరకు నిజామాబాద్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్మూర్ లో రాష్ట్రస్థాయి జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ క్రీడలు నిర్వహించారు.ఇట్టి క్రీడల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా బాలికల జట్టు తృతీయ స్థానం కైవసం చేసుకుంది. కాగా కూనూరు ఉన్నత పాఠశాలకు చెందిన చెవున బోయిన పూజ శ్రీ , సుతారి రిషిత, బుల్లె అమూల్య ముగ్గురు విద్యార్థులు జట్టుకు ప్రాతినిధ్యం వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ పర్వాజ్ నేతృత్వంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం శాలువాలతో వారిని ఘనంగా సన్మానించారు. తదనంతరం మేమెంటో సర్టిఫికెట్లను అందజేశారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పర్వాజ్ మాట్లాడుతూ ఆటలు చదువు రెండింటిని వేరుగా చూడలేమని ఆటలు కరికులంలో భాగమని ప్రతి విద్యార్థి తప్పనిసరిగా క్రీడల్లో పాల్గొనాలని, తద్వారా విద్య ఉద్యోగ ఉపాధి అవకాశాల్లో క్రీడా రిజర్వేషన్ పొందాలని హితువు పలికారు. ప్రభుత్వం క్రీడలను ఎంతగానో ప్రోత్సహిస్తుందని, ప్రభుత్వ ప్రైవేటు రంగాల్లో ఉన్నత విద్యలో క్రీడ కోటాలో రిజర్వేషన్,ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని వాటిని సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వారు విద్యార్థులకు తగు సలహాలు సూచనలు ఇచ్చారు. విద్యార్థులు రాష్ట్రస్థాయిలో మెరిట్ సాధించడానికి కృషి చేసిన వ్యాయమదర్శకులు ఆకుల సాయికుమార్ ను హెడ్మాస్టర్ ఉపాధ్యాయ బృందం అభినందించారూపాయలు.ఈ విద్యా



సంవత్సరంలోనే సబ్ జూనియర్స్ రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలను కూనూరు పాఠశాలలో నిర్వహించి, క్రీడాభివృద్ధికి సహకరిస్తున్న జనగామ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ బాధ్యులు గాదెపాక అయోధ్య, కాటంరాజి రెడ్డి లకు ప్రధానోపాధ్యాయులు ఎండి పర్వాజ్,వ్యాయామదర్శికులు ఆకుల సాయికుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ కాసర్ల రమేష్ బాబు, స్వరూపరాణి, విజయ శ్రీ, కవిత ,సిరాజుద్దీన్, సుచరిత, నాగార్జున, సురేందర్, సబేరా బేగం, రాంబాబు, శ్రీనివాస్ తదితరులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# మహా జాతర 2026 పోస్టర్ ఆవిష్కరణ



జఫర్గడ్ ప్రతినిధి,అతిపెద్ద ఆదివాసీ ఆధ్యాత్మిక వేడుకగా పేరొందిన సమ్మక్క సారలమ్మ మహా జాతర 2026కు సంబంధించిన పోస్టర్?ను జఫర్గడ్ డెవలప్మెంట్ కమిటీడ జఫర్గడ్ దేవాలయల అభివృద్ధి కమిటీ చైర్మన్ మంచాల ఎల్లయ్య ఆవిష్కరించారు. ఈ మహా జాతర 2026 జనవరి 28 నుంచి జనవరి 31 వరకు జఫర్గడ్ లో వైభవంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు .పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సర్పంచ్ మోహన్ రావు, ఉపసర్పంచ్ కుమార్, మొగిలి, విజయ్, రాజు. సోమయ్య, అనిల్, ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఆదివాసీ జాతరగా గుర్తింపు పొందిన జాతరకు భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని . భక్తులకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేపడతామని జఫర్గడ్ డెవలప్మెంట్ కమిటీడ జఫర్గడ్ దేవాలయలఅభివృద్ధి కమిటీ చైర్మన్ మంచాల ఎల్లయ్య తెలిపారు.

# లైన్స్ క్లబ్ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలోదుప్పట్ల పంపిణి





జఫర్గడ్ ప్రతినిధి, జనవరి 20,(తరంగాలు): లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ జఫర్గడ్ ఆధ్వర్యంలో తిమ్మంపేట, కొనచలం గ్రామాలలో దుప్పట్ల పంపిణీ కార్యక్రమం ను సర్పంచ్ చాడ కవిత రాజేందర్ రెడ్డి, చందా రమ రమేష్ అధ్యక్షతన జరిగింది. లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మామిడాల పూర్ణచందర్ చలికాలం దృష్టిలో పెట్టుకొని గ్రామపం చాయతీ సిబ్బంది ఉదయాన్నే లేచి గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు చేపడుతున్నారని వారికి చలి తీవ్రత ఎక్కువగా ఉంటుందని పూర్ణ చందర్ అన్నారు.

కార్యక్రమంలో సెక్రటరీ అంచు యుగేందర్ గైడింగ్ లైన్స్ కరుణాకర్ రెడ్డి ఎం జె ఎఫ్ మధుసూదన్ లైన్స్ క్లబ్ జఫర్గడ్ సభ్యులు మాదా శ్రీధర్, సోమేశ్వర్, శివ ప్రసాద్, వినయ్, తిమ్మంపేట గ్రామ ఉపసర్పంచ్ మండల రాకేష్ , అరుణ్ ప్రశాంత్ కుమార్ యాదగిరి సాంబయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

**మాజీ సర్పంచ్ బొగ్గుల అరుణ కుమారి**

# మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం

**బొగ్గుల భాస్కర్ రెడ్డితో ఫోన్లో మాట్లాడి పరామర్శించిన మాజీ ఎంపీ నామ**



ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 20 తరంగాలు : బీఆర్ఎస్ పార్టీ మధిర మండల ప్రధాన కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి మాతృమూర్తి, జాలిముడి గ్రామ మాజీ సర్పంచ్ బొగ్గుల అరుణ కుమారి మృతి పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. అరుణ కుమారి గ్రామ సర్పంచ్ గా ప్రజలతో ఆత్మీయంగా మమేకం అవటంతో పాటు గ్రామ అభివృద్ధిలో చెరగని ముద్ర వేశారని కొనియాడారు. అరుణ కుమారి కుమారుడు, బీఆర్ఎస్ పార్టీ మధిర మండల ప్రధాన కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డితో ఫోన్లో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకోని పరామర్శించారు. అరుణ కుమారి ఆత్మకి శాంతి కలగాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు

# కొంగ భద్రయ్య సేవలు మరువలేనివి

ఇల్లంద సర్పంచ్ బేతి సాంబయ్య



వర్ధన్నపేట ప్రతినిధి, జనవరి 20,తరంగాలు : మాజీ సర్పంచ్ కొంగ భద్రయ్య సేవలు మరువలేనివని ఇల్లంద గ్రామ సర్పంచ్ బేతి సాంబయ్య అన్నారు.

వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని పద్మశాలి సంఘం వద్ద కొంగ భద్రయ్య వర్ధంతి వేడుకలను వారి మనవడు కొంగ రజనీష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.మొదటగా విగ్రహాన్ని ఏర్పాటు చేసిన బేతి రామనాధం పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వ్యవసాయానికి మూలాధారమైన ఊర చెరువు, విద్యతో విలువలతో కూడిన సాంస్కృతి సాంప్రదాయాలను నేర్పే పాఠశాల సృష్టికర్త, చేనేత సహకార సంఘాల అభివృద్ధి కోసం పునాదులు వేసిన సంఘ కర్త, మాజీ సర్పంచ్, స్వతంత్ర సమరయోధులు కొంగ భద్రయ్య అని కొనియాడారు. 1964 నుండి 1970 వరకు సర్పంచిగా ఇల్లంద గ్రామ అభివృద్ధికి బాటలు వేసిన మహానుభావుడు కొంగభద్రయ్య అని అన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని గ్రామ అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమం లో గ్రామ ప్రముఖులు, కాంగ్రెస్ నాయకులు ఎద్దు సత్యనారాయణ, పోశాల వెంకన్న,బిఆరచవతీతీచస్ నాయకులు తుళ్ళ కుమారస్వామి,ఎరుగొండ వేణుగోపాల్ ,గోడిశాల శ్రీనివాస్, రంగస్థల కళాకారుడు సట్ల సమ్మయ్య,పలువురు వార్డు సభ్యులు, పద్మశాలి కులసంఘం పెద్దలు, కుటుంబ సభ్యులు సోమనాథం పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం అందరికీ స్వీట్ ,అల్పాహారం పంపిణీ చేశారు

## సర్పంచులు పారదర్శకమైన, బాధ్యతాయుత పరిపాలనందించాలి

వరంగల్, జనవరి 20,తరంగాలు: నూతనంగా ఎన్నికైన సర్పంచులు గ్రామాలను శ్రీరాముని వలె ఆదర్శంగా పరిపాలిస్తూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి మంచి పేరు సంపాదించుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. దేశంలోనే ఆదర్శ గ్రామంగా గుర్తింపు పొందిన గీసుకొండ మండలం గంగదేవిపల్లి గ్రామంలో జిల్లాలోని 11 మండలాలకు చెందిన నూతన సర్పంచుల కోసం నాలుగు విడతలుగా శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు.సోమవారం నిర్వహించిన మొదటి విడతలో భాగంగా గీసుకొండ, సంగెం, చెన్నారావుపేట మండలాలకు చెందిన 84 మంది సర్పంచులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ... కొత్తగా ఎన్నికైన సర్పంచులు అన్ని ప్రభుత్వ పథకాల పై సంపూర్ణ అవగాహన ప్రజలకు కల్పించాలని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పారదర్శకమైన, బాధ్యతాయుత పరిపాలన అందించాలని అన్నారు. గ్రామాభివృద్ధికి స్పష్టమైన ప్రణాళిక రూపొందించుకొని నిరంతరం కృషి చేయాలని,సర్పంచులు పంచాయతీ రాజ్ చట్టంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు.గ్రామ పాలన విధులు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు, ఆర్థిక నిర్వహణ, గ్రామాభివృద్ధి ప్రణాళికలు, విపత్తుల సమయంలో సర్పంచుల పాత్ర, డిజిటల్ సైన్ వినియోగం,ఆదర్శ గ్రామపంచాయతీల నిర్మాణం వంటి అంశాలపై ఈ శిక్షణలో అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.విద్య, వైద్యం నిరుపేదలకు అందేలా సర్పంచులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు సామాజిక అభివృద్ధి సాధించే దిశగా పని చేయాలన్నారు. మానవత్వ కోణంతో



సేవాభావంతో పాలన సాగించాలని సూచించారు. డిజిటల్ గవర్నెన్స్?కు అనుగుణంగా పని చేస్తూ సాంకేతికతను వినియోగించుకోవాలని తెలిపారు.బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, కుల వివక్ష, మూఢనమ్మకాల నిర్మూలనలో సర్పంచులదే కీలక పాత్ర అని స్పష్టం చేశారు. వరంగల్ మహానగరం రాష్ట్రంలో రెండో రాజధానిగా అవతరించబోతోందని రాష్ట్ర ముఖ్యమంత్రి పలుమార్లు పేర్కొన్న విషయాన్ని కలెక్టర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. సర్పంచులు ఏఐ వంటి ఆధునిక సాంకేతికతలను వినియోగిస్తూ స్మార్ట్ పాలన అమలు చేసి వరంగల్ జిల్లాను రాష్ట్రానికి ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో రాంరెడ్డి, టీవోటీలు పాక శ్రీనివాస్, కూచన ప్రకాష్, చంద్రకాంత్, జిల్లా ట్రైనింగ్ మేనేజర్ కూసం రాజమౌళి, సర్పంచ్ కూసం స్వరూప రమేష్, మూడు మండలాల పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు పాల్గొన్నారు.

## తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

### రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి అవకాశాలు పుష్కలం-'ఇండియా పెవిలియన్' ప్రారంభోత్సంలో మంత్రి శ్రీధర్?బాబు-దిగ్గజ పారిశ్రామికవేత్తలకు మంత్రి పిలుపు

హైదరాబాద్, జనవరి 20 (విజయక్రాంతి) : 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ' లో ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్?గా నిలిచిన తెలంగాణలో పెట్టుబడులు పెట్టి 'తెలంగాణ రైజింగ్'లో భాగస్వామ్యం కావాలని పారిశ్రామికవేత్తలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్?బాబు కోరారు. పారిశ్రామికాభివృద్ధికి అన్ని రకాలుగా అనుకూలంగా ఉన్న తెలంగాణతో కలిసి పని చేసేందుకు ముందుకు రావాలని ఆహ్వానించారుమంగళవారం వరల్డ్ ఎకనామిక్ ఫోరం(డబ్ల్యూఈఎఫ్) వార్షిక సదస్సులో భాగంగా దావోస్ లో ఏర్పాటు చేసిన 'ఇండియా పెవిలియన్' ప్రారంభోత్సవంలో తెలంగాణ తరపున మంత్రి శ్రీధర్?బాబు పాల్గొని మాట్లాడారు. 2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10శాతానికి చేర్చాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకుని, అందుకు అనుగుణంగా అడుగులు వేస్తున్నామన్నారు. తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చేలా నిపుణులు, పారిశ్రామికవేత్తలు, ప్రజల భాగస్వామ్యంతో కాంప్రహెన్సివ్ రోడ్ మ్యాప్?ను సిద్ధం చేశామని తెలిపారు. పెట్టుబడుల అనుకూలతలపై వివరణఈ విజన్ డాక్యుమెంట్?లో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చే కీలక రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చామన్నారు. ఫార్మాస్యూటికల్స్, లైఫ్ సైన్సెస్, బయో టెక్నాలజీ, హెల్త్ కేర్ ఇన్నోవేషన్, ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్స్, హార్డ్ వేర్ మాన్యుఫ్యాక్చరింగ్, ఐటీ, ఐటీఈఎస్, ఏరో స్పేస్, డిఫెన్స్, టెక్స్ టైల్, అప్పారెల్ మాన్యుఫ్యాక్చరింగ్, ఫుడ్ ప్రాసెసింగ్, ఆగ్రో బేస్డ్ ఇండస్ట్రీస్, రెన్యువబుల్ ఎనర్జీ, గ్రీన్ టెక్నాలజీస్ తదితర రంగాల్లో తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అనుకూలతలు,



అవకాశాలు, ఎకో సిస్టం గురించి మంత్రి వివరించారు. దావోస్ వేదికగా తమ ప్రభుత్వం గత రెండేళ్లలో సుమారు రూ.2.5 లక్షల కోట్ల పెట్టుబడులను సమీకరించిందన్నారు. 'తెలంగాణ బ్రాండ్' మరింత విశ్వవ్యాప్తం అయ్యేలా లైఫ్ సైన్సెస్ పాలసీ, తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్(టీఏఐహెచ్) ను దావోస్ వేదికగా లాంఛనంగా ఆవిష్కరిస్తామని చెప్పారు.

## కోరమీసాల స్వామి ఆలయాభివృద్ధికి కృషి



### కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ స్వామివారిని దర్శించుకున్న మంత్రి కొత్తకొండ ఆలయంలో లక్ష బిల్వార్చన

భీమదేవరపల్లి, జనవరి 20,తరంగాలు::ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయాభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తానని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హామీ ఇచ్చారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండకు విచ్చే సిన కేంద్ర మంత్రి బండి సంజయ్?కు ఆల య ఈవో కిషన్?రావు, చైర్మన్ బొజ్జపురి అశోక్, డైరెక్టర్లు, ఆలయ అర్చకులు, స్థానిక బీజేపీ నేతలు ఘన స్వాగతం పలికారుఈ సంద్భంగా బండి సంజయ్ వీరభద్రస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వ హించారు.కాగా ఆలయంలో లక్ష బిల్వార్చన వేడుకలు అర్చకులు వినయ్ శర్మ రాంబాబు రాజయ్య ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. అనంతరం సంజయ్ మీడియాతో మాట్లాడారు. ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శు భాకాంక్షలు తెలిపారు. కొత్తకొండ వీరభద్రస్వామి స్వామి బ్రహ్మోత్సవాలకు ప్రతి ఏటా రావడం ఆనవాయితీగా ఉందన్నారుఈ జిల్లా, రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉండాలని, అందరూ సుఖ సంతోషాలతో ఉండా లని వీరభద్రుని కోరుకున్నామన్నారు. ప్రతి ఒక్కరూ మోదీకి అండగా నిలవాలని కోరుకుంటున్నామన్నారు.ఆలయ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానన్నారు.కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీరామోజు శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య,జిల్లా కౌన్సిల్ మెంబర్ పైడిపల్లి పృథ్వీరాజ్,మండల సర్పంచ్ లు మాచర్ల కుమారస్వామి, సిద్ధమల్ల రమా రమేష్, బోయిని మహేష్, కొత్తకొండ దేవాలయ డైరెక్టర్లు దేవరాజు శంకర్,పొన్నాల మురళి, ఒద్దుల సంపత్, కొత్త కొండ వెంకటేశ్వర్లు, బొల్లంపల్లి ప్రకాష్, మార్పు సంజీవరెడ్డి, వల్లెపు మహేందర్ పాల్గొన్నారు.

## జిల్లాలో గంజాయి,మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్ డా సత్య శారద**

వరంగల్ ప్రతినిధి,జనవరి 20,తరంగాలు: జిల్లాలో మత్తు పదార్థాలు, మారకద్రవ్యాల నిరోధకాన్ని సమిష్టి కృషిచేసి యువత విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని జిల్లా కలెక్టర్ డా సత్య శారద పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ కాన్ఫరెన్స్ హాలులో మత్తు పదార్థాల నియంత్రణపై డిసిపి అంకిత్ కుమార్ తో కలసి సంబంధిత శాఖల అధికారులతో మత్తు పదార్థాల నియంత్రణ పై ఆయా శాఖల సమన్వయ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్టమైన చర్యల తో మత్తు పదార్థాల కు అలవాటు పడితే కలిగే నష్టాల పై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.యువత చెడు వ్యసనాలకు గురి కాకుండా చూడాలని అన్నారు.విద్యాసంస్థల సమీపంలో కిరాణా షాపుల వేదికగా గంజాయి ఇతర మత్తు పదార్థాల విక్రించుటకు అనుమానస్పద ప్రాంతాలలో నిఘా వేసి తరచూ పెట్రోలింగ్ చేయాలని డీసీపీకి పలు సూచనలు చేశారు . జిల్లాలో ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కాలేజీలలో ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు గా విద్యార్థిని విద్యార్థినులను ఏర్పాటు చేసి వారిని తరచు కాలేజీ విద్యార్థుల ప్రవర్తన నియమాల్ని పసిగడుతూ ఏదైనా అనుమానం వచ్చినట్లయితే వారిని గుర్తించి కౌన్సిలింగ్ ఇప్పించేలా చర్యలు తీసుకోవాల్సిందిగా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ ను ఆదేశించారు.జిల్లాలో మారు మూల ప్రాంతాల రైతులు వారు వేసే పంటలతో పాటు గంజాయిని పెంచకుండా ఏవైనా చర్యలు తీసుకునేందుకు తరచూ తనిఖీలు నిర్వహిం చి ఏఏదైనా అనుమామస్పదమైన రైతులు ఉన్నట్లు ఐతే కౌన్సిలింగ్ ఇప్పించాలనిజిల్లా వరంగల్ ,నర్సంపేట ఆర్డిఓలు,సుమ, ఉమారాణి, ఏసిపిలు మామునూర్ వెంకటేష్, ఏసీపీ నర్సంపేట రవీందర్ రెడ్డి, ఏసిపి వర్ధన్నపేట నర్సయ్య, జిల్లా వైద్యశాఖ అధికారి సాంబశివరావు సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## ప్రజా ప్రభుత్వానికి రుణపడి ఉంటాం

హనుమకొండ టౌన్, జనవరి 20,తరంగాలు: వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నా యిని రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు హనుమకొండ 60వ డివిజన్ వడ్డేపల్లిలో సోమ వారం మాజీ కార్పొరేటర్ ఏనుకొంటి నాగరాజు, డివిజన్ అధ్యక్షులు ఎనుకొంటి పు న్నంచందర్ ల ఆధ్వర్యంలో మొట్టమొదటి ఇందిరమ్మ ఇల్లు పూర్తి చేసుకున్న లబ్ధిదారులు గూటం రేవతి సురేందర్ రెడ్డి లకి అభి నందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మహిళా అధ్యక్షురాలు గన్నేబోయిన శ్వేతా గణేష్, రాణి, స్వప్న, కాంగ్రెస్ శ్రేణులు జనగాం శ్రీనివాస్ గౌడ్, బుస్సా నవీన్ కుమార్, ఎం.డి సాజిద్, పిట్టల వంశీ, మిడిదొడ్డి శేఖర్, మట్టపల్లి కమల్ కుమార్, ఎం.డి అక్మల్, నాగవెల్లి



యుగంధర్, పిట్టల శేషు, బోడ ప్రసాద్, అధికారులు వార్డ్ ఆఫీసర్ హరినాథ్, బిల్ కలెక్టర్ అజయ్ కుమార్ పాల్గొన్నారు.




printed published by Owened GADDAM NAGARAJU& Printed at arun publication at arun publicatio,HNO 51/1 indhiramma coony 1, nizampet Hyderabad RNI. NO TEL-TEL/2022/83463& published at HNO 3-123 shivanagar colony Elanda Wardhannapet warangal 506313.. telangana EDITOR:GADDAM NAGARAJU. CELL:9494923460.
Website: tharangalu.com Emalli: nagarajugaddam009@gamail com